RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 165 | శనివారం,04, జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## సంద్రంలో సాహస యాత్ర

- 150 కి.మీ. అలవోకగా ఈదిన 52 ఏళ్ల స్విమ్మర్ శ్యామల
- విశాఖ నుంచి ఈదుకుంటూ కాకినాడ తీరానికి రాక
- ఏడు రోజులు అలుపెరుగక ఈత
- ఆసియాలోనే మొదటి స్విమ్మర్‌గా ఘనత

నడి సముద్రంలో మహిళా స్విమ్మర్ గోలి శ్యామల సాహ సం చేశారు. విశాఖ నుంచి కాకినాడ వరకు 150 కిలోమీటర్లు అవలీలగా ఈది రికార్డు సృష్టించారు. మహిళల ఆరో గ్యం, పర్యాటకరంగ అభివృద్ధి లక్ష్యంతో కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన 52 ఏళ్ల గోలి శ్యామల డిసెంబరు 28న విశాఖలోని ఆర్కే బీచ్ నుంచి ఈత ప్రారంభించారు. జనవరి 3వ తేదీ శు క్రవారం మధ్యాహ్నానికి కాకినాడ రూరల్ ఎన్టీఆర్ బీచ్‌కు చేరుకున్నారు. ఆసియాలోనే ఈ లక్ష్యాన్ని సాధించిన మొదటి స్విమ్మర్‌గా అరుదైన ఘనత సొంతం చేసుకున్నారు. సముద్రంలో ప్రతిరోజూ సూర్యోదయం సమ యంలో ఆమె ఈత ప్రారంభించేవారు. సూర్యాస్తమయానికి ఆపేసి రాత్రి



విశ్రాంతి తీసుకునేవారు. దీని కోసం ఆమెకు సహకారంగా ఒక నేవీ బోటు వెంట వచ్చింది. స్విమ్మర్ శ్యామల మాట్లాడుతూ.. ఈ రికార్డుతో ప్రపంచంలోనే నాలుగో అంతర్జాతీయ స్విమ్మర్‌గా, దేశంలో నంబర్‌వన్‌గా నిలవడం ఆనందంగా ఉందన్నారు. భోజన విరామం కోసం మధ్యాహ్నం అరగంట బోట్‌లోకి వెళ్లి పెరుగు అన్నం, లిక్విడ్‌ని ఆహారంగా తీసుకున్నానని చెప్పారు. రాంబిల్లి సముద్రంలో తాబేళ్లు చక్కగా తనను వెంబడించడం ఆనందంగా ఉందని, జెల్లీ ఫిష్‌లు ఇబ్బంది పెట్టాయని తెలిపారు.

## ప్రజా పీడనగా ప్రజావాణి



- పరిష్కరించకుండా తిరస్కరించిన ఫిర్యాదులే అధికం
- రోజూ ప్రజదర్బార్ అని చెప్పి.. 2 రోజులకు తగ్గించారు
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పెట్టి ప్రహసనంగా మార్చారు
- ప్రజల ఆశలను అడియాశలుగా మార్చిన ప్రభుత్వం
- సర్కారు తీరుపై మండిపడిన మాజీమంత్రి హరీశ్‌రావు
- సమాచార హక్కు చట్టం ఆధారంగా ప్రజావాణి గుట్టురట్టు

ప్రతిరోజూ ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో డబ్బాకొట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాపీడనగా మార్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజావాణిలో పరిష్కరించకుండా తిరస్కరించిన దరఖాస్తులు ఎక్కువ అని విమర్శించారు. ప్రజావాణి అసలు బండారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా ఆయన బట్టబయలు చేశారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజూ ప్రజాదర్బార్ నిర్వహిస్తామని చెప్పి నిర్వహించకపోగా దానిని ప్రజావాణిగా పేరుమార్చారని తెలిపారు. కానీ అది ప్రజాపీడనగా మారిందని మండిపడ్డారు.

## హైదరాబాద్‌కు కాళేశ్వరం నీళ్లు!

- కొండపోచమ్మను కాదని మల్లన్నసాగర్‌కే సర్కారు మొగ్గు
- 20 టీఎంసీల తరలింపు అంటూ
- అంచనా వ్యయం భారీగా పెంపు
- 7300 కోట్లతో గోదావరి ఫేజ్-2
- మంజీరా పాత లైన్‌కు ప్రత్యామ్నాయంగా మరో పైపులైన్
- జలమండలి భేటీలో సీఎం నిర్ణయం

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 'కాళేశ్వరంతో కొత్తగా ఒక్క ఎకరాకు కూడా నీళ్లందింది లేదు.. ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగింది' అంటూ నానా రచ్చ చేసి.. భారీ వరదకు ఒక్క పిల్లర్ కుంగితే దాన్ని ఎన్నికల అస్త్రంగా వాడుకొని.. అధికారంలోకి రాగానే మొత్తంగా ప్రాజెక్టునే పక్కకు పెట్టాలని చూసిన రేవంత్‌రెడ్డికి, ఇప్పుడు అదే కాళేశ్వరం దిక్కయింది. హైదరాబాద్ మహా నగరానికి మంచినీటిని అందించేందుకుగాను గోదావరి జలాల తరలింపులో కేసీఆర్ ప్రభుత్వం



సంకల్పించిన పథకాన్ని అమలు చేయడం ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌కు అనివార్యంగా మారింది.

## థాయ్‌లాండ్ ప్రధాని ఆస్తులు 3 వేల కోట్లు



బ్యాంకాక్, జనవరి 3: థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర తనకు భారీ ఆస్తులున్నట్టు శుక్రవారం ప్రకటించారని ఆమె పార్టీ వర్గాలు తెలిపాయి. ఆమె దగ్గర రూ.17 కోట్ల విలువైన 200 డిజైనర్ బ్యాగులు, రూ.42 కోట్ల విలువైన 75 లేటెస్ట్ లగ్జరీ వాచ్‌లు ఉన్నాయని స్థానిక మీడియా తెలిపింది. జాతీయ అవినీతి వ్యతిరేక కమిషన్‌కు ఆమె ఈ వివరాలు సమర్పించారు. తనకు మొత్తం రూ.3,430 కోట్లకు పైగా ఆస్తులున్నట్టు షినవ్రత తెలిపారు.టెలికం బిలియనీర్, థాయ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవ్రత చిన్న కూతురైన పేటోంగ్టార్న్ గతేడాది సెప్టెంబర్‌లో ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.


## దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్టుకు ప్రయత్నం విఫలం

సియోల్: దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్టుకు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. దీంతో అరెస్టును వాయిదా వేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. సుమారు ఆరు గంటల పాటు.. అధ్యక్షుడి భద్రతా సిబ్బందితో పోలీసులు వాగ్వాదానికి దిగారు. చివరకు పోలీసులు వెనక్కి వెళ్లిపోయారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఘటనలో యూన్‌పై నిఘా సంస్థలు దర్యాప్తు చేపడుతున్నాయి.దేశంలో మార్షియల్ లాను అమలు చేయాలని గత డిసెంబర్‌లో యూన్ ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అధ్యక్షుడు యూన్‌పై విపక్షాలు అభిశంసన ప్రకటించాయి.



## నేను కూడా శీష్ మహల్ కట్టగలను

- కేజ్రీపై మోదీ చురకలు



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిశిత విమర్శలు చేశారు. దేశరాజధానిలోని 4 కోట్ల మంది ప్రజలకు నివాస గృహాలు కల్పించడం ద్వారా సొంతింటి కలను తాము సాకారం చేశామని, తన కోసం ఒక్క ఇల్లు కూడా కట్టుకోలేదని, తాను కూడా 'శీష్ మహల్' కట్టగలనని ప్రధాని అన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కేజ్రీవాల్ నివసించిన విలాసవంతమైన భవనం 'శీష్ మహల్' కొద్దికాలంగా వార్తల్లో ప్రముఖంగా ఉంది.

అశోక్ విహార్ రామ్‌లీలా గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో నరేంద్ర మోదీ మాట్లాడుతూ, భారతదేశం ఈరోజు రాజకీయ, ఆర్థిక సుస్థిరతకు ఒక నిదర్శనంగా నిలిచిందని, 2025లోనూ ప్రపంచ దేశాల్లో భారతదేశ స్థానం మరింత బలపడనుందని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాల్లో ఒకటిగా ఈ ఏడాది భారతదేశం నిలువనుందని అన్నారు. ఈరోజు ఢిల్లీకి గుర్తుండిపోయే రోజని, గృహ, మౌలిక వసతుల, విద్యారంగాల్లో గుణాత్మక మార్పులు తెచ్చే ప్రాజెక్టులతో సిటీ అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు.



## పరిహారం.. ఉదారం!

- రైతులకు వీలైనంత ఎక్కువ మొత్తం అందాలి
- ఈ విషయంలో కలెక్టర్లు చొరవ చూపాలి
- ఆర్ఆర్ఆర్ భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి
- దీని కోసం ప్రజా ప్రతినిధులు, రైతులతో చర్చించండి
- దక్షిణ భాగం అలైన్‌మెంట్ చేయించండి
- అటవీ, పర్యావరణ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు
- అండర్‌పాసల నిర్మాణానికి ముందే జాగ్రత్తలు తీసుకోండి
- మూడేళ్లలో 'హ్యామ్' విధానంలో రోడ్లు పూర్తి కావాలి: రేవంత్

ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణను త్వరగా పూర్తి చేయాలని, రైతులకు పరిహారం నిర్ణయించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్బిట్రేటర్లుగా ఉన్న జిల్లా కలెక్టర్లు వీలైనంత ఎక్కువ మొత్తంలో రైతులకు పరిహారం అందేలా చూడాలని నిర్దేశించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారుల భూసేకరణ, పరిహారం, హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో రహదారుల నిర్మాణం, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ''భూసేకరణ సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులతోనూ చర్చించండి. తరచూ రైతులతో సమావేశమై.. ఆయా రహదారుల నిర్మాణాలతో కలిగే ప్రయోజనాలను వివరించండి. తద్వారా భూ సేకరణను వేగవంతం చేయవచ్చు'' అని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ (దక్షిణ)కు ఎన్‌హెచ్ఏఐ సూత్రప్రాయ ఆమోదం తెలిపినందున.. హెచ్ఎండీఏతో అలైన్‌మెంట్ చేయించాలని నిర్దేశించారు. హైదరాబాద్‌ను కలిపే 11 రహదారులకు ఆటంకం లేకుండా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, వాటికి ఔటర్ రింగు రోడ్డు, ఆర్ఆర్ఆర్ అనుసంధానంలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

## మరో వైరస్ కలకలం

-రోగులతో చైనా ఆసుపత్రులు కిటకిట

-భారత్ అలర్ట్



చైనాలో మరో వైరస్ కలకలం సృష్టిస్తోంది. ఆ వైరస్ పేరు హ్యూమన్ మెటానిమోవైరస్ (హెచ్ఎంపీవీ). చైనాలో ఈ వైరస్ శరవేగంగా విస్తరిస్తోంది. దీంతో చైనా ఆసుపత్రులు..ఈ వైరస్ బాధితులతో కిటకిటలాడుతోన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ వైరస్ వ్యాప్తిపై దృష్టి కేంద్రీకరించాలంటూ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్‌ను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆదేశించింది. శ్వాస కోశ లక్షణాలు, ఇతర ఫ్లూ కేసులను నిశితంగా పరిశీలించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ వైరస్ శరవేగంగా వ్యాపిస్తోన్న నేపథ్యంలో అంతర్జాతీయ ఏజెన్సీలతో భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది.

**ఇంతకీ ఈ వైరస్ లక్షణాలు ఏమిటంటే..?**

ఫ్లూ, ఇతర శ్వాస కోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగా ఉంటాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా ఉండడంతోపాటు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుందని వివరిస్తున్నారు. అయితే వైరస్ తీవ్రత అధికంగా ఉంటే.. బ్రాంకైటిస్, నిమోనియాకు దారి తీయవచ్చని చెబుతున్నారు. ఇక ఈ వైరస్ సోకితే.. వ్యాధి లక్షణాలు బయటపడడానికి మూడు నుంచి ఆరో రోజుల వ్యవధి పడుతుందని అంటున్నారు. కానీ ఈ వైరస్.. చిన్నారులు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి లేని వారికి సోకే అవకాశమున్నట్లు పలు వైద్య సంస్థలు ఇప్పటికే స్పష్టం చేశాయి

# పరిహారం.. ఉదారం!

**అటవీ శాఖ కొర్రీలేంటి? సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు**

రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ సమస్యల పరిష్కారానికి ఆర్అండ్‌బీ, అటవీ శాఖ నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం మీదుగా సాగే నాగ్‌పూర్–విజయవాడ (ఎన్‌హెచ్– 163జీ) రహదారి, ఆర్మూర్–జగిత్యాల–మంచిర్యాల రహదారి (ఎన్‌హెచ్– 63), జగిత్యాల–కరీంనగర్ (ఎన్‌హెచ్ – 563) రహదారుల నిర్మాణంతోపాటు వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో (ఎల్‌డబ్ల్యూఎఫ్) రోడ్ల నిర్మాణానికి సంబంధించి భూ్యసకరణ, అటవీ అనుమతుల్లో అడ్డంకుల తొలగింపునకు ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే రహదారుల నిర్మాణంలో అటవీ శాఖ ఎందుకు కొర్రీలు పెడుతోందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (పీసీసీఎఫ్) డోబ్రియల్‌ను సీఎం ప్రశ్నించారు. గతంలో కొన్ని నిబంధనలను పాటించకపోవడంతో సమస్యలు ఉన్నాయని ఆయన బదులిచ్చారు. దాంతో, రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామని, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వెంటనే నివేదిక రూపంలో సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఈ సమస్యల పరిష్కారానికి ఆర్ అండ్ బీ, అటవీ శాఖ నుంచి ఒక్కో అధికారిని కేటాయించాలని, వారితో పది రోజులకోసారి సీఎస్ సమీక్షించి త్వరగా అనుమతులు వచ్చేలా చూడాలని నిర్దేశించారు. ఇక్కడ కాకపోతే ఆర్ అండ్ బీ, అటవీ శాఖల మంత్రులు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి, అధికారులతో సమావేశమై అనుమతులు సాధించాలని సూచించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అండర్ పాస్‌లను విస్మరిస్తుండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దాంతో, రైతులు కిలోమీటర్ల కొద్దీ దూరం వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా చూడాలని, ఈ మేరకు నిర్మాణ సమయంలోనే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.

**హ్యామ్ విధానంలో..**

రాష్ట్రంలో హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బీ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్లు రహదారులు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అనే తేడా లేకుండా ఒకే రకమైన నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కన్సల్టెన్సీల నియామకం, డీపీఆర్‌ల తయారీ, రహదారుల నిర్మాణంలో క్రియాశీలంగా వ్యవహరించాలని నిర్దేశించారు. ఈ రహదారుల నిర్మాణం మూడేళ్లలో పూర్తికావాలని స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపట్టాలని, కూలిన వంతెనలను వెంటనే నిర్మించాలని ఆదేశించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను వెంటనే విడుదల చేసి, కేంద్రం నుంచి రావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్‌ను పొందాలని ఆర్థిక శాఖ అధికారులకు సూచించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, రోడ్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు కాళేశ్వరం నీళ్లు!

కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లోనే హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు మూసీ ప్రక్షాళనకు 30 టీఎంసీల గోదావరి జలాల కేటాయింపును జోడించారు. ఇప్పుడు దానికి అనుగుణంగానే హైదరాబాద్ నగరానికి కాళేశ్వర జలాలను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది కాకపోతే కేసీఆర్ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో కొండపోచమ్మసాగర్ నుంచి జలాల తరలింపునకు పథకాన్ని రూపకల్పన చేస్తే.. రేవంత్ ప్రభుత్వం పొంతనలేని సాంకేతిక హేతుబద్ధతతో పైప్‌లైన్ల పొడవు పెంచుకునేందుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తరలించేలా పథకాన్ని ప్రతిపాదించి ఖజానాపై వేల కోట్ల భారాన్ని మోపేందుకు సిద్ధమైంది. నాడు మల్లన్నసాగర్‌ను వ్యతిరేకించిన వాళ్లే ఇప్పుడు అదో జలభాండాగారం అనే ప్రాతిపదికన హైదరాబాద్ మంచినీటి పథకాన్ని చేపడుతున్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి రూ.1,060 కోట్లతో పది టీఎంసీల గోదావరి జలాలను నగరానికి తరలించేందుకు అవకాశమున్నది. కాంగ్రెస్ సర్కారు మల్లన్నసాగర్‌ను తెరపైకి తెచ్చి తొలుత 15 టీఎంసీల తరలింపునకు రూ.5,560 కోట్ల అంచనా వ్యయాన్ని నిర్ణయించింది. తాజాగా 20 టీఎంసీల తరలింపు అంటూ అంచనా వ్యయాన్ని ఏకంగా రూ.7,300 కోట్లకు పెంచినట్టు తెలిసింది. కేవలం కాగితాల్లోనే అంచనా వ్యయాన్ని వేల కోట్లు పెంచుకుంటూ పోతూ ఖజానాపై ప్రభుత్వం భారీభారం మోపుతున్నదని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా పైపులైన్ల పొడవు పెంచేందుకే జలాల తరలింపు పరిమాణాన్ని పెంచి కొండపోచమ్మ నుంచి మల్లన్నసాగర్‌కు డిజైన్ మార్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**జలమండలి అధికారుల మొర**

జలమండలి ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఏడాది నుంచి సంస్థకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులు మంజూరు కావడం లేదని అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎంకు మొర పెట్టుకున్నారు. జలమండలి ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకే సరిపోతున్నదని వివరించారు. ఆదాయ, వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సీఎం సూచించారు. జలమండలి సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని చెప్పారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని చెప్పారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు నిధులు సమకూర్చుకోవాలని, తకువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని సూచించారు. అందుకు డీపీఆర్లు తయారు చేయించాలని చెప్పారు.

**జల్ జీవన్ మిషన్ వైపు అడుగులు వేద్దాం**

ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9,800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్టు సీఎంకు అధికారులు నివేదించారు. 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న మంజీరా పైపులైన్లకు కాలం చెల్లిందని, రిపేర్లు వస్తే దాదాపు 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతున్నదని వివరించగా పాత లైను వెంట అధునాతన లైన్ నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని సూచించారు. సమావేశానికి బోర్డు చైర్మన్ హోదాలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

**20 టీఎంసీలు తరలించేలా మార్పులు**

రాబోయే 25 ఏండ్ల అవసరాలను అంచనా వేసుకొని గ్రేటర్ హైదరాబాద్‌లో మంచినీటి సరఫరాకు సరిపడా మౌలిక సదుపాయాలకు ప్రణాళికను తయారు చేయాలని జలమండలి అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా ప్లాన్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్‌ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన జలమండలి బోర్డు సమావేశంలో హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశించిన గోదావరి ఫేజ్–2 ప్రాజెక్టును మల్లన్నసాగర్ నుంచి చేపట్టాలా? కొండపోచమ్మ సాగర్‌ను ఎంచుకోవాలా? అనే అంశంపై చర్చించారు.

# సంద్రంలో సాహస యాత్ర

తన బృందంలో ఒక డాక్టర్, ముగ్గురు సూపర్ డైవర్స్, ఫీడర్, అబ్జర్వర్ ఉన్నారని తెలిపారు. రోడ్డు మార్గంలో అంబులెన్స్ వచ్చిందన్నారు. ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి చెందాల ని, ఇతర దేశాల స్విమ్మర్లు ఇక్కడకు వచ్చి స్విమ్మింగ్ చేయాలని ఆకాంక్షించారు. వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

**కాకినాడ తీరంలో ఘన స్వాగతం**

సాహస యాత్ర పూర్తి చేసుకున్న స్విమ్మర్ శ్యామలకు కోరమాండల్ ఒడిస్సీ ఓషన్ స్విమ్మింగ్ ఆధ్వర్యంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ కమిషనర్ భావన, కాకినాడ సీపోర్టు ప్రైవేట్ లిమిటెడ్ ప్రతి ప్రతినిధులు కాకినాడ తీరంలో ఘనస్వాగతం పలికారు. అభినందన సభలో ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ.. ఎంత టి క్లిష్టమైన సమస్య ఉన్నా కుంగిపోకుండా మహిళలంతా ధైర్యంగా, ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. శ్యామల సముద్రంలో అసమాన్య సాహస యాత్ర చేశారని చెప్పారు. గతంలో శ్రీలంక నుంచి రామసేతు వరకు, లక్షద్వీప్ వద్ద సముద్రంలో ఈది రికార్డు సృష్టించారని చెప్పారు.

# అప్పుడు అహంకారం.. ఇప్పుడు మమకారమా?

**-పదేళ్లలో కవితకు బీసీలెందుకు గుర్తుకురాలేదు: సీతక్క**



పదేళ్లు తెలంగాణను పరిపాలించి, బీసీ వర్గాలకు ఏమైనా చేశారా..? అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మంత్రి సీతక్క ప్రశ్నించారు. అధికారం కోల్పోగానే బీసీరాగం ఎత్తుకున్నారని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కవితకు బీసీలు ఎందుకు గుర్తుకురాలేదని మంత్రి నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు బీసీల పట్ల అహంకారంతో వ్యవహరించి.. ఇప్పుడు మమకారం కురిపిస్తే బీసీలు నమ్మేస్థితిలో లేరన్నారు. బీసీ ముసుగుతో కవిత మరో రాజకీయ డ్రామా మొదలుపెట్టారని, అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్.. బీసీ మంత్రులకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

**మూతపడిన అంగన్వాడీల పునరుద్ధరణ**

సాంకేతిక కారణాలు, న్యాయపరమైన చిక్కులతో మూతపడిన అంగన్వాడీ కేంద్రాలను తక్షణం పున:ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు కార్పొరేట్ ప్లేస్కూళ్లను మించిపోయేలా పని చేయాలని సూచించారు.

# థాయ్‌లాండ్ ప్రధాని ఆస్తులు 3 వేల కోట్లు

తనకు 11 బిలియన్ బాత్(థాయ్ కరెన్సీ) పెట్టుబడులు ఉన్నాయని ఆమె తెలిపారు. తనకు సుమారు అయిదు బిలియన్ బాత్‌ల అప్పులున్నట్టు కూడా ఆమె ప్రకటించారు. థక్సిన్ కుటుంబం షిన్ కార్ప్ టెలికమ్యూనికేషన్ కంపెనీతో వ్యాపారంలో బాగా లాభాలు గడించింది. ఆ తర్వాత ఆయన కుటుంబం రాజకీయాల్లోకి వచ్చింది. పేటోంగ్టార్న్ తన కుటుంబం నుంచి థాయ్ ప్రధానిగా ఎన్నికైన నాలుగో వ్యక్తి.

# దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్టుకు ప్రయత్నం విఫలం

దీంతో దక్షిణకొరియాలో తీవ్ర రాజకీయ సంక్షోభం ఏర్పడింది. పలు కేసుల్లో విచారణకు హాజరుకావాలని సియోల్ కోర్టు ఇటీవల ఇచ్చిన సమన్లను యూన్ బేఖాతరు చేశారు. మూడు సార్లు ఆయన సమన్లను విస్మరించారు. దీంతో ఇటీవల సియోల్ కోర్టు.. యూన్ అరెస్టుకు వారెంట్ జారీ చేసింది.

# ప్రజా పీడనగా ప్రజావాణి

సీఎం రేవంత్‌రెడ్డి కేవలం ఒకే ఒకరోజు హాజరై 10 నిమిషాల పాటు మాత్రమే ప్రజల నుంచి వినతులు స్వీకరించారని గుర్తుచేశారు. దీన్నిబట్టే ప్రజాదర్బార్ పట్ల ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తేటతెల్లమైందని అన్నారు. కనీసం మంత్రులైనా ఉంటారని ఆశించిన జనానికి నిరాశే ఎదురవుతున్నదని చెప్పారు. మంత్రులకు గాంధీభవన్‌కు వెళ్లేందుకు ఉన్న తీరిక ప్రజావాణికి రావడానికి మాత్రం లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు రాకుండా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో ప్రజావాణిని నామమాత్రంగా నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతినిత్యం నిర్వహిస్తామని ఊదరగొట్టి ఇప్పుడు వారానికి రెండు రోజులు మాత్రమే నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆ రెండు రోజులు ఎన్నో వ్యయప్రయాసలకు, దూరాభారాలకు ఓర్చి దరఖాస్తులు అందిస్తే.. అది వృథాప్రయాసగా మిగిలిపోతున్నదని ఫిర్యాదుదారులు వాపోతున్నారని తెలిపారు.

**సగానికిపైగా తిరస్కరణ**

ప్రజావాణి ప్రారంభించినప్పటి నుంచి గతనెల (డిసెంబర్) 9వ తేదీ నాటికి వచ్చిన 82,955 పిటిషన్లలో కేవలం 43,272 పిటిషన్లు మాత్రమే గ్రీవెన్సెస్ (పరిష్కరించదగిన సమస్యలు) కిందకు వస్తాయని అధికారులు చెప్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. అన్యాయం, హకులకు భంగం, ప్రభుత్వ పథకాలు అందకపోవడం, అధికారులు తమ విధులు నిర్వహించకపోవడం, ప్రజలకు సిటిజన్ చార్టర్ ప్రకారం అందవలసిన సదుపాయాలు అందకపోవడం వంటివాటినే తాము గ్రీవెన్సెస్‌గా పరిగణిస్తామని అధికారులే ధ్రువపరుస్తున్నారని (సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన సమాచారం ఆధారంగా) ఆయన ఉదహరించారు. అంటే భూ తగాదాలు, భూ నిర్వాసితుల సమస్యలు, నిరుద్యోగుల సమస్యలు, పేదరిక సంబంధ సమస్యలు, ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల అమలు మొదలైనవి గ్రీవెన్సెస్ కిందకు రావని సగం కన్నా ఎక్కువ దరఖాస్తులను తిరస్కరించిన విషయాన్ని ఆయన ఆధారాలతో సహా బయటపెట్టారు.

**ప్రహసనంగా ప్రజావాణి**

ప్రజావాణి ప్రహసనంగా మారిందని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణికి వచ్చిన మొత్తం 82,955 పిటిషన్లలో గ్రీవెన్సెస్‌గా గుర్తించినవి కేవలం 43,272 మాత్రమేనని తెలిపారు. వీటిలో 27,215 పరిష్కరించామని అధికారులు చెబుతున్నదాంట్లో ఎంతమాత్రం నిజంలేదని అన్నారు. క్షేత్రస్థాయిలో తమకు ఉన్న స్పష్టమైన సమాచారం ప్రకారం .. అనేక అంశాలకు సంబంధించిన సమస్యలను పరిషరించకుండానే ఫైళ్లను క్లోజ్ చేశారని తెలిపారు. ప్రజావాణిలో తమ సమస్యలు పరిషారమవుతాయని ఎంతో ఆశతో వ్యయప్రయాసలకు ఓర్చి హైదరాబాద్ దాకా వచ్చిన వారి ఆశలు అడియాసలవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కొండంత ఆశలు రేపి, గోరంత కూడా న్యాయం చేయని దైన్యం నెలకొన్నదని మండిపడ్డారు.

# హరిత హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ

- పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి
- ఆవిష్కరణల కేంద్ర బిందువుగా ఐఐటీహెచ్
- వర్క్‌షాపలో డిప్యూటీ సీఎం భట్టి
- ఐదేళ్లలో లిథియం ప్రాసెసింగ్ ప్లాంట్: సింగరేణి సీఎండీ

రానున్న రోజుల్లో హరిత హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నీటిపై తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్లకు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని, 2030 నాటికి 2వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీహెచ్‌లో శుక్రవారం ఏఐసీఎంఆర్‌హెచ్ (ఆస్ట్రేలియా–ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్) వర్క్‌షాపను శుక్రవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఖనిజ ఉత్పత్తులు, పరిశోధనల కోసం ఐఐటీహెచ్‌తో సింగరేణి ఒప్పందం కుదుర్చుకుంది. భట్టి సమక్షంలో ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి, సింగరేణి సీఎండీ బలరాం ఈ ఒప్పంద



పత్రాలను మార్చుకున్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా ఖనిజాల అంచనా, క్లిష్టమైన ఖనిజాల వెలికితీతకు వ్యూహాలు, ఖనిజాల రీసైక్లింగ్ తదితర అంశాలపై శాస్త్రవేత్తలు చర్చించనున్నారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఐఐటీ హైదరాబాద్.. కలల కర్మాగారమని, ఆవిష్కరణల కేంద్ర బిందువని కొనియాడారు. ఆర్థిక వృద్ధికి, ఉపాధి కల్పనకు ఇంజిన్ వంటిదని ప్రశంసించారు. క్లిష్టమైన ఖనిజాలు, పునరుత్పాదక ఇంధనం అనేవి.. ఆర్థిక వ్యవస్థకు నిర్మాణ వస్తువులని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై దృష్టి, శాస్త్రీయ ఆవిష్కరణలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. సదస్సులో సింగరేణి సీఎండీ బలరాం మాట్లాడుతూ సింగరేణి పరిధిలో ప్రస్తుతం 245.5 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయగా, మరో 259 మెగావాట్ల ప్లాంట్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి వీటిని పూర్తి చేయడం ద్వారా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి గుర్తింపు సాధించనుందన్నారు. రాజస్థాన్‌లో 1500 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. బొగ్గు నుంచి అమ్మోనియం నైట్రేట్ తయారీ, బొగ్గు నుంచి మిథనాల్ తయారీ, పంప్డ్ స్టోరేజీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. విదేశాల్లో లిథియం మైనింగ్‌కు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేస్తున్నామని, వచ్చే ఐదేళ్లలో తెలంగాణలోనే ప్రయోగాత్మకంగా లిథియం ప్రాసెసింగ్ ప్లాంట్ స్థాపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న బూడిదలో 500పీపీఎంల పరిమాణంలో అరుదైన ఖనిజాలు ఉన్నట్లు తేలిందని, వీటిని వినియోగించుకునే అవకాశాలపై అధ్యయనం చేయిస్తామన్నారు.

# నేను కూడా శీష్ మహల్ కట్టగలను

**- కేజ్రీపై మోదీ చురకలు**

"ఈ రోజు ఇక్కడకు వచ్చినప్పుడు ఎన్నో పాత జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయి. ఇందిరాగాంధీ నియంతృత్వానికి వ్యతిరేకంగా యావద్దేశం పోరాడుతున్నప్పుడు నాలాంటి ఎందరో అజ్ఞాతంలో ఉండి ఉద్యమించారు. ఇదే అశోక్ విహార్‌లో జీవనం సాగించాను" అని మోదీ తెలిపారు. దీనికి ముందు రూ.4500 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలను మోదీ ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్–సిటు స్లమ్ రిహాబిలేషన్ ప్రాజెక్టు కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఫ్లాట్‌లను ప్రధాని సందర్శించారు.

# సంపాదకీయం

## తేరుకుంటున్న సిరియా

సిరియన్లలో అత్యధికులు సున్నీలు కాగా, షియాలు, కుర్దులకు సంబంధించి సమస్యలు తేలికగా పరిష్కారం కాకపోవచ్చు. అస్సాద్ షియా తెగకు చెందినవాడు. కనుక తమపై కక్ష సాధింపు చర్యలు ఉండవచ్చుననే భయంతో అస్సాద్ చెందిన అలావీ షియాలు, ఇతర షియాలు దేశం వదిలి పారిపోతున్నట్లు వార్తలు చెప్తున్నాయి. కనుక వారికి భరోసా కల్పించవలసి ఉంటుంది. మరొక వైపు ఈశాన్య ప్రాంతంలో విస్తారంగా గల కుర్దులను అమెరికా తన పలుకుబడితో ఉంచుకొనగా, వారితోపాటు తమ దేశంలోని కుర్దులు కలిసి టర్కీ సమగ్రతకు ముప్పు తెస్తున్నట్లు భావించే టర్కీ, రెండు వైపుల గల కుర్దులనూ అణచివేయజూస్తున్నది. సిరియాతో పాటు కుర్దులు, అమెరికా, టర్కీలను మధ్య రాజీ కుదిరితే తప్ప ఈ సమస్య తేలదు. అందువల్ల ఈ విషయం తగినంత సమయం తీసుకోవచ్చు. సిరియా కొత్త నాయ కత్వం ఎదుట గల మరొక రెండు సమస్యలు రష్యా, ఇరాన్‌తో ఎట్లా వ్యవహరించటమన్నది ఒకటైతే, ఇటీవలి పరిణామాలను అనువుగా చేసుకుంటున్న ఇజ్రాయెల్, సిరియాకు చెందిన గోలన్ కనుమల ప్రాంతాన్ని మరింతగా ఆక్రమించుకుంటూ తామిక అక్కడి నుంచి ఖాళీ చేయబోమని బాహాటంగా ప్రకటించటం. నియంత అస్సాద్‌ను కూలదోసి ఈ నెల 8కి నెల రోజులు పూర్తి చేసుకోనున్న సిరియా మొదట భావించిన దాని కన్నా వేగంగా కుదుటపడుతుండటం గమనించదగ్గది. ఈ పరిణామం కొత్త ప్రభుత్వానికి, అక్కడి ప్రజలకే గాక మొత్తం పశ్చిమాసియాకు, ప్రపంచానికి కూడా సంతోషించవలసిన విషయమవుతున్నది. దీని అర్థం సిరియా ఎదుట గల సమస్యలన్నీ పరిష్కారం అయిపోయాయనో, ఆ పని త్వరగా జరిగిపోతుందనో కాదు. సమస్యలు తీవ్రమైనవి. అవి పరిష్కారం అయ్యేందుకు తగినంత సమయం అవసరం. బహుశా చాలా కాలమే తీసుకోవచ్చు. కాని, కొత్త నాయకత్వం తీసుకుంటున్న వైఖరి, అందుకు అనుగుణంగా చెప్తున్న మాటలు, చేస్తున్న చర్యలు మాత్రం ఆశాభావాన్ని కలిగిస్తున్నాయి. అన్నింటి కన్నా ముందు గమనించవలసిన విషయాలు కొన్నున్నాయి. తిరుగుబాటుకు నాయకత్వం వహించిన హయాత్ తహరీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) గ్రూపు అధినేత అబూ మొహమ్మద్ అల్ జూలానీ తన ఈ విధమైన అజ్ఞాత యుద్ధ కాలపు మారు పేరును, తిరుగుబాటు విజయవంతమైన మరునాడే వదలుకుని, తన అసలు పేరు అహమద్ అల్ షరాకు వెంటనే మార్చుకున్నాడు. దేశంలోని అందరు ప్రజలు ఒకటేనని, తాము అన్ని జాతులు, తెగలు, మతాలు, వర్గాలకు ఒకటి చేసి అందరి మేలు కోసం పరిపాలించగలమని అదే రోజు ప్రకటించాడు. మహిళలపై ఎటువంటి వివక్ష ఉండదని కూడా స్పష్టం చేశాడు. ఈ కొద్ది పాటి మాటలతోనే ఆయనను సిరియన్ ప్రజలతోపాటు ప్రపంచంలో అనేకులు కొత్త దృష్టితో చూడటం మొదలైంది. ఆ విధంగా ఒక్క రోజులోనే సానుకూల దృష్టిని సంపాదించుకున్న అహమద్ అల్ షరా, అప్పటి నుంచి ఈ సరికి 25 రోజులు గడిచిన కాలంలోనూ అదే విధమైన వైఖరిని కొనసాగించాడు. ఆయనకు, హెచ్‌టిఎస్‌కు వారు 13 సంవత్సరాల క్రితం తిరుగుబాటు ప్రారంభించినపుడు ఐక్యరాజ్య సమితి, అమెరికా శిబిరంతోపాటు అనేక దేశాలు టెర్రరిస్టు ముద్ర వేశాయి. అందుకు తగినట్లు ఆ సంస్థకు అల్ కాయెదా, ఐఎస్ఐఎస్ వంటి సంస్థలతో ప్రత్యక్ష సంబంధాలుండేవి. అహమద్ షరాపై అమెరికా కోటి డాలర్ల బహుమతి కూడా ప్రకటించింది. సిరియా ఈశాన్య ప్రాంతంలోని కుర్దులను పోటీ దళాలుగా తయారు చేసి అన్ని విధాలుగా సహాయం చేసింది. టర్కీ తన గ్రూపును తాను నిర్మించింది. అస్సాద్ షియా అయినందున అరబ్ రాజ్యాలు సున్నీ గ్రూపులకు సహాయం చేశాయి. అస్సాద్ కాలంలో మరి కొన్ని తిరుగుబాటు గ్రూపులు ఏర్పడ్డాయి. ఇటువంటి అల్లకల్లోలపు పరిస్థితుల మధ్య ఇంచుమించు ఒక్క చేతితో అస్సాద్‌ను కూలదోసిన అహమద్ షరా, ఈ గ్రూపులన్నింటిని ఒకటి చేయచూడటం పెద్ద సవాలుగా మారింది. అదే విధంగా తమకు గల టెర్రరిస్టు ముద్రను తొలగింపజేసుకోవటం. ముందు గా ఇవి జరిగితే గాని, అస్సాద్ కాలంలో సిరియాపై ఐక్యరాజ్య సమితితో పాటు అమెరికా తదితర దేశాలు విధించిన ఆర్థిక ఆంక్షలు పోవటానికి, ఆ దరిమిలా దేశాభివృద్ధి కోసం చర్యలకు అవకాశం వుండదు. ఈ పాతిక రోజులుగా కొత్త నాయకుడు చేస్తూ వస్తున్నది అదే. తమ పట్ల సిరియన్లకు, బయటివారికి విశ్వాసం ఏర్పడేందుకు వెంటనే ఖైదీలందరినీ విడుదల చేయించాడు. మహిళల వస్త్రధారణ, విద్యాభ్యాసంపై ఆంక్షలు రద్దు చేశాడు. వివిధ రకాల పౌర స్వేచ్ఛలను పునరుద్ధరింప చేశాడు. అస్సాద్‌కు పూర్తి మద్దతుగా ఉండిన రష్యా, ఇరాన్‌లతో సహా అన్ని దేశాలతో సత్సంబంధాలు ఉండగలవని ప్రకటించాడు. ఈ పనులు చేస్తూ, సిరియాపై, వ్యక్తిగతంగా తనపై గల ఆంక్షలు ఎత్తివేయవలసిందిగా అందరినీ కోరాడు. సిరియా భౌగోళికంగా కీలక ప్రదేశంలో ఉంది. అందువల్ల పైన పేర్కొన్న ప్రకటనలు, చర్యలను గమనించటంతో అరబ్ రాజ్యాలు, పాశ్చాత్య దేశాలు తమ రాయబార కార్యాలయాలను ఒకదాని వెంట ఒకటి వేగంగా తెరిచాయి. వివిధ దేశాల దౌత్యప్రతినిధులు డమాస్కస్‌కు చేరి అహమద్ షరాతో సమావేశమయారు. అమెరికా ప్రతినిధి బృందం సైతం ఆయనను కలవటమే గాక తనపై గల కోటి డాలర్ల రివార్డును ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. ఆ ప్రకారం టెర్రరిస్టు ముద్ర కూడా తొలగిపోయింది.

ఈ సానుకూల పరిణామాలన్నీ ఇంత త్వరగా చోటు చేసుకోవటం సాధారణ విషయం కాదు. ఒకవైపు ఇవి జరుగుతుండగానే మరొక వైపు అహమద్ షరా, దేశంలోని అన్ని గ్రూపులను సమావేశపరచి, అన్ని ఒకటిగా విలీనం కావాలని, కొత్త సిరియా సైన్యంగా రూపొందాలని కోరాడు. అందుకు దాదాపు అన్ని గ్రూపులు అంగీకరించటం మారుతున్న పరిస్థితులను సూచిస్తున్నది. తమ హెచ్‌టిఎస్ గ్రూపును కూడా రద్దు చేయనున్నట్లు ఆయన అదే సమావేశంలో ప్రకటించాడు. ఈ క్రమం రానున్న కాలం లో పూర్తి కాగలదని భావించవచ్చు. అయితే, ఈ క్రమానికి సంబంధించి రెండు చిక్కు సమస్యలు కూడా ఉన్నాయి. సిరియన్లలో అత్యధికులు సున్నీలు కాగా, షియాలు, కుర్దులకు సంబంధించి సమస్యలు తేలికగా పరిష్కారం కాకపోవచ్చు. అస్సాద్ షియా తెగకు చెందినవాడు. కనుక తమపై కక్ష సాధింపు చర్యలు ఉండవచ్చుననే భయంతో అస్సాద్ చెందిన అలావీ షియాలు, ఇతర షియాలు దేశం వదిలి పారిపోతున్నట్లు వార్తలు చెప్తున్నాయి.

కనుక వారికి భరోసా కల్పించవలసి ఉంటుంది. మరొక వైపు ఈశాన్య ప్రాంతంలో విస్తారంగా గల కుర్దులను అమెరికా తన పలుకుబడితో ఉంచుకొనగా, వారితోపాటు తమ దేశంలోని కుర్దులు కలిసి టర్కీ సమగ్రతకు ముప్పు తెస్తున్నట్లు భావించే టర్కీ, రెండు వైపుల గల కుర్దులనూ అణచివేయజూస్తున్నది. సిరియాతోపాటు కుర్దులు, అమెరికా, టర్కీలను మధ్య రాజీ కుదిరితే తప్ప ఈ సమస్య తేలదు. అందువల్ల ఈ విషయం తగినంత సమయం తీసుకోవచ్చు. సిరియా కొత్త నాయకత్వం ఎదుట గల మరొక రెండు సమస్యలు రష్యా, ఇరాన్‌తో ఎట్లా వ్యవహరించటమన్నది ఒకటైతే, ఇటీవలి పరిణామాలను అనువుగా చేసుకుంటున్న ఇజ్రాయెల్, సిరియాకు చెందిన గోలన్ కనుమల ప్రాంతాన్ని మరింతగా ఆక్రమించుకుంటూ తామిక అక్కడి నుంచి ఖాళీ చేయబోమని బాహాటంగా ప్రకటించటం. అదే విధంగా సిరియన్ సైనిక కేంద్రాలు, ఆయుధాగారాలపై వందలాది దాడులు జరుపుతూ వారి బలాన్ని ధ్వంసం చేయటమే లక్షమని చెప్తూ, సిరియా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించటం. ఇది తగదని ఐక్యరాజ్యసమితితో పాటు యూరోపియన్ దేశాలు ఖండించినా లెక్కచేయకపోవటం. సిరియా కొత్త ప్రభుత్వం ఈ చర్యలను ఎదుర్కొనే శక్తి లేక సాధారణ నిరసనలకు పరిమితమవుతున్నది. ఇది చివరకు ఏ విధంగా పరిణమించవచ్చునన్నది పెద్ద సవాలే.

పోతే, అస్సాద్‌కు మద్దతునిచ్చిన రష్యాకు సిరియాలో మధ్యధరా సముద్ర తీరాన టార్టస్ వద్ద ఒక నౌకాస్థావరం, హెమెయితిమ్ వద్ద ఒక వైమానిక స్థావరం ఉన్నాయి. వాటిని మూసివేయవలసిందిగా కొత్త ప్రభుత్వం ఏమీ ఆదేశించలేదు గాని, రష్యా మాత్రం తన యుద్ధ విమానాలను మరొక మధ్యధరా సముద్ర తీర దేశమైన లిబియాకు తరలించటం మొదలుపెట్టింది. చివరకు ఏమి జరిగేదీ వేచిచూడవలసిన విషయం. కొత్త ప్రభుత్వంతో సంబంధాల కోసం ఇరాన్ ఆరంభించిన ప్రయత్నాలు ఏమయేదీ కూడా కొంత కాలానికి గాని స్పష్టత రాదు. చివరకు మిగిలే దీర్ఘకాలిక సమస్య ఆర్థికాభివృద్ధి, పేదరికం తగ్గింపు. సిరియాలో గల సహజ వనరులు ఇంత కాలం సరిగా వినియోగానికి రాకపోవటమో, దోపిడీకి గురి కావటమో జరిగింది. దేశంలో 80 శాతం పేదరికం ఉన్నట్లు అంచనా.

ఈ పరిస్థితులు మారుటానికి అరబ్ దేశాలు, పాశ్చాత్య కూటమి తగు సహాయం దీర్ఘ కాలం పాటు చేస్తూపోవటంతో పాటు కొత్త ప్రభుత్వం సమర్థవంతంగా పాలించవలసి ఉంటుంది. అహమద్ షరా సూచించినట్లు రాజ్యాంగ రచన, ఎన్నికల నిర్వహణకు నాలుగేళ్ళుపట్టినా, ఈలోగా ఆయన ఇంత వరకు చూపిన వేగాన్నే పరిపాలనలోనూ చూపవలసి ఉంటుంది.

# ఇజ్రాయెల్ యుద్ధకాంక్ష!

ఉధృతమైన మారణహోమంగా 2024 సంవత్సరం చరిత్రలో నిలిచిపోయినా కానీ, కొన్ని ధనిక, అత్యంత శక్తివంతమైన సంస్థలు మాత్రం ఈ మారణహోమం సాధారణమైనదే అన్న భావనతో ఉంటున్నాయి. ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణహోమానికి పాశ్చాత్య ప్రభుత్వాలు నివారించే ప్రయత్నాలు చేపట్టడం లేదు. ప్రపంచంలో అగ్రరాజ్యం అమెరికా కూడా ఇజ్రాయెల్ రణజ్వాలలతో చలికాచుకుంటోంది. ప్రధాన స్రవంతి మీడియా సైతం గాజాలోని ఇజ్రాయెల్ మారణహోమాన్ని ప్రేక్షకునిలా చూస్తోంది. మొత్తం మీద ఏ దేశమూ ఇజ్రాయెల్‌కు యుద్ధ విరమణకు పిలుపు ఇవ్వకుండా వెనుకంజ వేస్తున్నాయి. 14 నెలలుగా గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఆపలేకుంటున్నాయి.

ఆక్రమిత పాలస్తీనా భూభాగం వెస్ట్‌బ్యాంక్ నుంచి అణచివేతలను అడ్డుకోలేకుంటున్నాయి. అలాగే ఎలాంటి హెచ్చరికలు లేకుండా లెబనాన్‌లో సాగుతున్న దాడులను నిలువరించలేకుంటున్నాయి. ఈ 14 నెలల్లోనే 45,000 మంది కన్నా ఎక్కువ సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వీరిలో అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులే ఉండడం గమనార్హం. ఈ దారుణాలపై ప్రపంచ దేశాలు మౌనం పాటించడం బాధ్యతారాహిత్యమైన సంక్లిష్టతే కాదు ఎంతో నష్టదాయకం. దీనికి తోడు మరో వాస్తవ విషయం ఏమిటంటే ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులకు కావలసిన ఆయుధాలు సరఫరా చేస్తున్నది అమెరికాయే. ఇటీవల యెమెన్ నుంచి వచ్చిన హౌతీ బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకోవడానికి మొట్టమొదటిసారి థాడ్ (టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్) అనే బ్రహ్మాస్త్రాన్ని ఇజ్రాయెల్ ప్రయోగించింది. థాడ్ భారీ క్షిపణి వ్యవస్థను రూపొందించింది అమెరికాయే.

దీన్ని బట్టి ఇజ్రాయెల్ మారణహోమానికి పరోక్షంగా అమెరికా ఏ విధంగా సహకరిస్తోందో తెలుస్తుంది. ఈ మారణహోమం రెండో ప్రపంచ యుద్ధకాలం నాటి బీభత్సకాండను గుర్తుకు తెస్తోందని శాంతికాముకులు ఆక్షేపిస్తున్నారు. పాలస్తీనాకు ప్రత్యేక పాత్రికేయులుగా వ్యవహరిస్తున్న ఫ్రాన్‌కెస్కా అల్బనీస్ ఇజ్రాయెల్ హత్యలకు కచ్చితమైన పదం మారణహోమమేనని వ్యాఖ్యానించారు. డిసెంబర్ 26న ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అథనామ్ ఘెబ్రోయెసెస్, ఆయన బృందం యెమెన్‌లోని సనా విమానాశ్రయం వద్ద ఉండగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరగడం అత్యంత దారుణం. దాడుల నుంచి కొన్ని మీటర్ల దూరంలోనే తప్పించుకుని వీరు బయటపడడం మానవతా వాదులందరికీ ఆందోళన కలిగించింది. యెమెన్‌లోని సనా విమానాశ్రయాన్ని ఇజ్రాయెల్ టార్గెట్ చేసుకోవడం వల్లనే ఈ సంఘటన జరిగింది. ఈ దాడిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్న దానికి ఉదాహరణ ఇది మొదటిసారి కాదు, సెప్టెంబరులో ఇజ్రాయెల్ అక్రమంగా ఆక్రమించుకున్న తన ఆక్రమిత ప్రాంతాల నుంచి తక్షణం వైదొలగాలన్న ఐక్యరాజ్య సమితి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందినా ఫలితం కనిపించలేదు. ప్రపంచ సమస్యల పరిష్కారంలో ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలు ఏమాత్రం ఫలించని నిరుత్సాహపరిచే నిష్క్రియకు ఇది మరో తార్కాణంగా నిలిచిపోయింది. ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెతన్యాహుపై అవినీతి ఆరోపణలు కోర్టు వరకు అతన్ని దోషిగా తీసుకువచ్చినా ఆ దేశ శాసన వ్యవస్థ నుంచి ఆయనకు కొంత మినహాయింపు కనిపిస్తోంది. నెతన్యాహుపై అవినీతి, మోసం, నమ్మకద్రోహం వంటి కేసులు ఉన్నా అతడ్ని ఏమీ చేయలేకపోతున్నాయి. తనపై అవినీతి ఆరోపణలు అర్థరహితమని, తాను నిబద్ధతగల నాయకుడినని, ఇజ్రాయెల్ ప్రయోజనాల రక్షకుడినని నెతన్యాహు తన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారు. ఇజ్రాయెల్ దేశాన్ని రక్షించే క్రమంలో ఇలాంటి ఆరోపణలు చేయడమంటే సముద్రంలో నీటి చుక్కను వేయడమేనని వ్యాఖ్యానించారు. భద్రతా కారణాల దృష్టా రహస్య బంకర్‌లో ఆయన ఇటీవల విచారణకు హాజరయ్యారు. కీలకమైన యుద్ధ సమయంలో ప్రధానిగా బాధ్యతలను నిర్వహిస్తూనే విధిగా కోర్టుకు హాజరయ్యానని తన సాహసాన్ని మరోసారి చెప్పుకున్నారు. ఇజ్రాయెల్ చట్టాల ప్రకారం దోషిగా తేలినా ప్రధాని రాజీనామా చేయవలసిన అవసరం లేదు. గాజాలో ఏర్పడిన మానవతా సంక్షోభాన్ని నివారించాలంటూ భారత్ కూడా పలుమార్లు పిలుపునిచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా పాలస్తీనియన్ల సంక్షేమం కోసం 2.5 మిలియన్ డాలర్ల (రూ. 20.83 కోట్లు) సాయం విడుదల చేసింది. పాలస్తీనా శరణార్థుల కోసం పని చేసే ఐక్యరాజ్యసమితి సంస్థ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ)కు భారత్ విరాళం అందజేసింది. యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎకు వార్షికంగా 5 మిలియన్ డాలర్ల సాయం అందజేస్తామని భారత్ 2018లోనే హామీ ఇచ్చింది. ఇందులో భాగంగానే 2023 24 సంవత్సరానికి సంబంధించి తొలి విడతగా 2.5 మిలియన్ డాలర్లను అందజేసింది. విద్య, వైద్యం వంటి వాటికి ఐక్యరాజ్య సమితి సంస్థ ఈ నిధులను వెచ్చించనుందని వెస్ట్‌బ్యాంక్ రామల్లాలోని భారత ప్రతినిధి తెలిపారు. పాలస్తీనాకు సహాయం అందించే అలాంటి ఐరాస సంస్థను వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్ తీర్మానించడం గర్హనీయం. పాలస్తీనా రాజ్యస్థాపనకు ఇజ్రాయెల్ వ్యతిరేకిస్తోంది. ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్ మారణహోమాన్ని నివారించడానికి చొరవ తీసుకోకుంటే మరింత అధ్వాన పరిస్థితులు ఏర్పడి మానవత్వమన్నది అసలు చిరునామా లేకుండాపోతుంది. 2024 అత్యంత విషాద ఘట్టంగా గడిచిపోయింది. ఇప్పుడీ కొత్త సంవత్సరంలోనైనా ఇజ్రాయెల్ వంటి రణపిపాస దేశాలకు తగిన ప్రాయశ్చితం కలగాలని మేధావులు కాంక్షిస్తున్నారు.

# అందుల జ్ఞానప్రదాత లూయీ బ్రెయిలీ

అందులకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయుడు, ఫ్రెంచ్ విద్యావేత్త, సృష్టికర్త. ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహోన్నత వ్యక్తి లూయీ బ్రెయిలీ. లూయీ బ్రెయిలీ 1809 జనవరి 4 న మోనిక్ బ్రెయిలీ, సైమన్ రేనే బ్రెయిలీ దంపతులకు పారిస్ దగ్గరలోని "క్రూవే" గ్రామంలో జన్మించాడు. . బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా గుడ్డి వాడయ్యాడు. పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలకు బ్రెయిల్ చదువు కోవడానికి వెళ్ళాడు. బ్రెయిల్ అసాధారణ ప్రతిభ సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించి, అప్పటికి అమలులో ఉన్న "లైన్ టైపు" పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులోనే అదే స్కూలులో ప్రొఫెసరుగా నియమించబడ్డాడు. పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీకై కృషిచేసాడు.

అంధులకు పుస్తకాలు ప్రింటుచేయడానికిఅంతవరకు ఉన్న విధానాలు బ్రెయిలుకు లోపభూయిష్టంగా కనబడ్డాయి. అంధులకు చూసే అవకాశం లేదు. కనుక ఆ ప్రింటింగు విధానం స్పర్శపై ఎక్కువగా ఆధారపడి వుండాలని గ్రహించాడు. ఆ అక్షరాలు నున్నగా కాకుండా చుక్కలు చుక్కలుగా వుండాలని భావించాడు. ఒక గీతగా కాకుండా, చుక్కలు చుక్కలుగా వుంటే చదవటం తేలిక అని బ్రెయిల్ నిశ్చయానికి వచ్చాడు. 1821 లో ఛార్లెస్ బార్బియర్ అనే సైనికాధికారి, తన సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారం గుర్తించేందుకు 12 ఉబ్బెత్తు చుక్కలతో సంకేత లిపిని తయారు చేసాడు. దీని గురించి తెలుసుకున్న బ్రెయిలీ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను అంకెలను, సంగీత చిహ్నాలను రూపొందించాడు. ఈ నిరంతర శ్రమవల్ల 1851 లో క్షయ వ్యాధికి గురై 1852 జనవరి 6న మరణించాడు. బ్రెయిలీ శిష్యులు తమ గురువు గారు రూపొందించిన లిపికి గుర్తింపునివ్వాలని పోరాటం చేయగా అతని లిపికి అధికార గుర్తింపునిచ్చి బ్రెయిలీని తమ దేశపు ముద్దుబిడ్డగా కొనియాడింది ఫ్రాన్స్. ఈ రోజు ప్రపంచ అంధులకు అన్ని రకాల పుస్తకాలు, పత్రికలు ఆ లిపిలోనే వస్తున్నాయి. అందుకే అంధుల మనసుల్లో, వారి మునివేళ్లలో చిరకాలం జీవిస్తూనే ఉంటాడు బ్రెయిలీ. అంధులకు చదువు చెప్పాలంటే వారికి పుస్తకాలు కావాలి. కంటితో వారు చూడ లేరు. స్పర్శ తప్ప మరో మార్గంలో వారు స్వయంగా చదువకోలేరు. అందుచేత మామూలు ప్రింటింగు పద్ధతినికాక, ఎత్తుగా ఉబ్బివుండే విధంగా అక్షరాలుఉన్న పుస్తకాలు కావాలి. స్పెయిన్ దేశానికి చెందిన ఫ్రాన్సిస్కో లూకాస్ 16వ శతాబ్దంలో చెక్కమీద ఎత్తుగా ఉబ్బివుండే అక్షరాలను చెక్కే పద్ధతి రూపొందించాడు. విచిత్రమేమంటే గ్రుడ్డివాళ్ళకు చదువుకోవడానికి పుస్తకాలు ఎలా ప్రింటు చేయాలన్న విషయంలో ఎక్కువ కృషి సల్పింది అంధులే. రకరకాల ప్రయోగాలు చాలాకాలం జరిపారు. అయితే వారు చెక్క బోర్డు మీద పుస్తకాలు తయారు చేయాలని ప్రయత్నించారు. పారదస్ అనే అంధుడైన సంగీతజ్ఞుడు, అతని మిత్రుడు హెయిలీ కలిసి పేపరు మీద ఎత్తుగా ప్రింటు చేసే విధానం రూపొందిం చారు.

. 1784లో ఇది కనుగొన్న ఘనత బ్రెయిలీకి దక్కింది. తరువాత ఎంతోమంది దీని గురించి పరిశోధన కొనసాగించారు. అయితే అవి గ్రుడ్డివారికి చదువు నేర్చు కొనడానికి అంత సులభంగా వుండేవికావు. ఆధునిక యుగంలో గ్రుడ్డివారి పుస్తకాలన్నీ బ్రెయిల్ పద్ధతిలో ఉంటున్నాయి. దీనిని కనుగొన్న వ్యక్తి లూయీ బ్రెయిలీ. తన పరిశోధన ద్వారా విప్లవాత్మకమైన మార్పు సాధించి నవయుగ వైతాళికుడయ్యాడు. 20 సంవత్సరాల యువకుడైన బ్రెయిల్ తన నూతన పద్ధతి సిద్ధాంతీకరించాడు. మరి 5 సంవత్సరాల పరిశోధనలో బ్రెయిల్ తన పద్ధతిలో సంపూర్ణత సాధించాడు. ఆరు చుక్కలను వివిధ రకాలుగా ఉపయోగించడం వల్ల బ్రెయిలీ మొత్తం అక్షరాలను రూపొందించాడు. ఇది విప్లవా త్మకమైన మార్పు, ఆరుపాయింట్లు వివిధ రకాలుగా వాడి మొత్తం ఇంగ్లీషు అక్షరాలన్నీ పలికేటట్లు చేశాడు. ఒక చుక్కనుండి ఆరు చుక్కలలోనే మొత్తం అక్షరాలన్నీ తయారు చేశాడు. ఆ విధంగా మొత్తం భాషకు 250 గుర్తులు ఈ ఆరు చుక్కలలో బ్రెయిల్ రూపొందిం చాడు. ఈ రకంగా గ్రుడ్డివారు బ్రెయిలులో వ్రాయగలరు. చదవగలరు. వారికి ఇతరుల సహాయం అక్కరలేదు. ఇంగ్లీషు, తెలుగు, భాషలన్నీ ఎడంనుండి కుడికి వ్రాస్తాంకదా. బ్రెయిల్‌లో కుడినుండి ఎడమకు వ్రాయడం జరుగుతుంది. బ్రెయిలులో టైపురైటర్లు కూడా రూపొందించడం జరిగింది. అంధులకు అతను కనుగొన్న లిపికి గుర్తింపు అతని మరణానంతరమే వచ్చింది. సంగీతాన్ని కూడా తన లిపిలో వ్రాయడం అతని విశిష్టత.

ప్రపంచ వ్యాప్తంగా బ్రెయిలీ లిపికి గుర్తింపు వచ్చి అంగీకరించినా, అమెరికా 1916లోనే దానిని ఆమోదించింది. అస్తమయం సవరించుబ్రెయిలీ 1852 జనవరి 6 న 43 సంవత్స రాల పిన్న వయస్సులోనే మరణించాడు.. బ్రెయిలీ మరణ శతాబ్ది సందర్భంగా 1952లోఅతని అస్తికలను పారిస్‌లో పాంథియన్‌లోకి మార్చి విశిష్ఠ వ్యక్తిగా అతనిని గౌరవించారు. బ్రెయిలీ 200 జన్మదినో త్సవం సందర్భంగా 2009లో ప్రపంచవ్యాప్తంగా అతనిని కీర్తించారు. బెల్జియం, ఇటలీ బ్రెయిలీ బొమ్మతో రెండు యూరోల నాణాన్ని విడుదల చేశాయి. మన భారతదేశం బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసింది. అదే విధంగా అమెరికా ఒక డాలరు నాణాన్ని విడుదలచేయడం అపూర్వం, అంధులకు విద్యాదానం చేసిన మహనీయుడు బ్రెయిలీ చిరస్మరణీయుడు. అందులకు లూయీ బ్రెయిలీ చేసిన కృషి ఫాన్స్ దేశానికే కాదు యావత్ ప్రపంచంలో ఉన్న మానవాళికి ఆయన చేసిన కృషి ఎల్లవేళలా నిలిచి ఉండే మహనీయుడు మహోన్నత వ్యక్తి లూయీ బ్రెయిలీ.....

పెరిక మధు

# భారతీయ గ్రంథాలు... కీర్తి సంకేతాలు



అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక" అని ఆర్యోక్తి అక్షరం ఒక శక్తివంత మైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వ హించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి', పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్య శాస్త్రం', హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెప లాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. గ్రంథానికి మృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వసువును బట్టి ఎంతకాలం మన గలుగుతుందో నిర్ణయ మవుతుంది. తాళపత్ర, బూర్జ పత్ర, తామ్రపత్ర, చర్మపత్ర రూపాలలో ఉన్నవి శిథిలా లైతే, తిరిగి ప్రతి లేఖనాలవు తాయి. మనిషి అజ్ఞానంతోనో, తెలియకో, విలువ స్వార్థపరుడై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపాలకు చావే లేదు కదా. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్, మన దేశ తత్వ సాహిత్యన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులైనాయి, చైనా, టిబెట్, ఆఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసు కెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వ్మాయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రాతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరి ణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ప్రస్తానత్రయం, భారత భాగవత రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం, గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపంచంలో ఏ జాతీ, ఏ దేశం, భారత దేశానికి సాటి రావని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృ తిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాల యాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడు కునేది. ముద్రణా యంత్రాల ఆధునీ కరణ జరిగింది.

మరీ ముఖ్యంగా డిజిటలైజేషన్ వల్ల ముద్రణ నాణ్యమైన, అంద మైన ముద్రణలతో పాటుగా నేడు "ఈ గ్రంథాలు" ఉపయోగ పడు తున్నాయి. అయినా ముద్రిత గ్రంథ ఉపయోగం ఇంకా తగ్గు ముఖం పట్టలేదు. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవు తున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనా త్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మి కాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటేమిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం.

ఇలాంటి స్థితిలో పుస్తక ప్రదర్శన నిర్వహించడం చాలా ఉపయుక్తం. 1989 అక్టోబరు 29 నుంచి నవంబరు 8 వరకు విజయ వాడలో మొదటి పుస్తక ప్రదర్శన నిర్వహించారు. 1980ల్లో రాజమండ్రిలో ఒక దశాబ్దం పాటు పుస్తక మహోత్సవాన్ని అక్కడి నిర్వాహకులు నిర్వహించారు. ఆ పుస్తక ప్రదర్శనలో భాగంగా విజయ వాడలోని ప్రముఖ ప్రచురణ కర్తలు పుస్తక దుకాణాల యజమానులు పాల్గొనేవారు. రాజమండ్రి పుస్తక ప్రదర్శన నిలిపి వేయడంతో నేషనల్ బుక్ ట్రస్ట్ సహాయంతో 1989 అక్టోబరు 29 నుంచి నవంబరు 8 వరకు విజయవాడలో మొదటి పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఆ స్ఫూర్తితో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిఏటా విజయ వాడ పుస్తక మహోత్సవం గత 34 ఏళ్లుగా విజయ వాడ నగరంలో కొనసాగించడం అభినందనీయం.

ఈ ఏడు జనవరి 2 నుంచి 12 వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విజయవాడ బుక్ ఎక్జిబిషన్ కొనసాగుతుందని వీబీఎఫ్ఎస్ కార్యదర్శి మనోహర్ నాయుడు తెలిపారు. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పిడికిటి రామకోటేశ్వరరావు, ప్రధాన సాహిత్య వేదికకు రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు, విద్యార్థుల కార్యక్రమాలు నిర్వహించే ప్రతిభా వేదికకు రతన్‌టాటా పేర్లు పెట్టినట్లు వీబీఎఫ్ఎస్ అధ్యక్షుడు కె.లక్ష్మయ్య పేరొన్నారు. ఈ ఏడాది 294 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈసారి ఎక్కువగా ఇంగ్లీషు బుక్ పబ్లిషర్లు రానున్నారు. పుస్తక ప్రదర్శనలో ఉండే స్టాళ్లలో ప్రతి పుస్తకంపై తప్పనిసరిగా 10శాతం రాయితీ ఇస్తారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

బహు భాషలు, రచయితలు, గ్రంథాలు, ముద్రాపకులు, ఒక్కచోట చేరితే అదొక విజ్ఞాన విశ్వమే అవుతుంది. అందుకే చాలా మందికి ప్రీతిపాత్రం గ్రంథాల జాతరా. దేవున్ని జాతరలో కొలిచినట్లే, గ్రంథాలను పరమ పవిత్రంగా భావించే సంస్కృతి భారతీయులది. కొనే వారు, చదివే వారు, సంరంభాన్ని కన్నుల పండువగా తిలకించే వారు, కౌటుంబిక, స్నేహ, ప్రేమికుల, విద్యార్థుల, రచయితల, కవుల, సాహితీ కారుల బృందాలు ఒక్క చోట కలిసి పండుగ చేసుకునే పుస్తక మేళాకు వెళ్ళిన వారికి మరచిపోలేని అనుభూతులను మిగులుస్తుంది అనేది నూటికి నూరు పాళ్ళు నిజం.

తెలంగాణ సేన

శనివారం,04, జనవరి, 2025

## మునుగోడు నియోజకవర్గం రోడ్డు నెట్వర్క్ లో తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలి

-.రోడ్లు మరియు భవనాలు అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, జనవరి -03, తెలంగాణ సేన న్యూస్:

మునుగోడు నియోజకవర్గంలో ఈ నాలుగు సంవత్సరాలలో నిర్మించే రోడ్లు తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు.... మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు... ఈ సమీక్షలో రోడ్ల నిర్మాణం పై అధికారులకు పలు సూచనలు చేశారు... ప్రస్తుతం టెండర్ ప్రాసెస్లో ఎన్ని రోడ్లు ఉన్నాయి... పనులు జరుగుతున్న రోడ్ల సంఖ్య ఎంత... భవిష్యత్తులో ఇంకా ఎన్ని రోడ్లకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి... రోడ్డు నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు... గత పది సంవత్సరాలుగా నిర్వహణకు నోచుకోని రోడ్లన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు... గ్రామాలలో నిర్మించే రోడ్లకు డ్రైనేజీ, ఫుట్ పాత్, స్పీడ్ బ్రేకర్స్, సూచిక బోర్డులు ఉండేలా చూడాలన్నారు.... ప్రతి రోడ్డు నిర్మాణంలో ప్రమాదపు మలుపులను తీసేసి వీలైనంత భద్రతతో కూడిన నాణ్యమైన రోడ్లను నిర్మాణం చేయాలని ఆదేశించారు... ప్రజలకు రోడ్డు భద్రత చాలా ముఖ్యమని సూచిస్తూ అధికారులతో మాట్లాడి రోడ్డు భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు....

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి....



నాంపల్లి, జనవరి- 03, తెలంగాణ సేన న్యూస్:

మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండలం లోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళ లోకానికి ఒక దిక్సూచి లాగా దారి చూపిందని,బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా, అంటరానితనం ,కుల వివక్షత వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేశారని,మహిళలకు మొదటిసారిగా విద్యను నేర్పించిన మొదటి గురువు కొనియాడారు.నేటి మహిళలు చైతన్యవంతమై అణిచివేత, ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటాచారి, సందీప్, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతరావుపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం



జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ వారి సహకారంతో గజ్వేల్ మండలం అనంతరావు పల్లి గ్రామం లో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ రాంజీ డాక్టర్ రాజిరెడ్డి గోపాలమిత్ర గౌరీ శంకర్ మాట్లాడుతూ పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు వైద్యం అందజేయడం జరుగుతుందని పాడి రైతులు, జబ్బు చేసిన పశు వులను పశువుల డాక్టర్లకు చూపించాలని కోరారు,ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహాల్ రెడ్డి సింగాటం పశు వైద్యశాల డాక్టర్, వి.ఏ. కిరణ్, వి.ఏ. మహేందర్, గోపాలమిత్ర సూపర్వైజర్,భాస్కర్ గౌడ్, ఓఎస్ శంకర్, మహేందర్, యాదగిరి, మల్లేష్, పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు




హైదరాబాద్, జనవరి-03, తెలంగాణ సేన న్యూస్:

హైదరాబాదు లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జయంతిని జనవరి 3న ఆమె గౌరవార్థం తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకోవడం, ఈ రోజును ఏటా "మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం"గా జరుపుకోనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు.అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఆమె బాలికా విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, బండారి రాజు,కల్పన తదితరులు పాల్గొన్నారు.

## సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



కొడంగల్, తెలంగాణ సేన న్యూస్:

"సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో "వికారాబాద్ జిల్లా కోడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తూ మహిళలకు రక్షణ మహిళా రాజ్యాంగం రిజర్వేషన్లు మహిళలు ఎడ్యుకేషన్ సంబంధించినటువంటి అనేక మార్పుల కోసమై ఉద్యమించాలని చదువే వద్దనే రోజుల్లో చదువు మనకు అందించినటువంటి మహోన్నతమైనటువంటి మాతృమూర్తి మన సావిత్రిబాయి పూలే మరి మహనీయుల చరిత్రని కచ్చితంగా మనం మన పిల్లలకు నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీను, కాంగ్రెస్ లీడర్ కృష్ణంరాజు, సిపిఎం సిఐటియు నాయకులు బుస చంద్రయ్య, బిసి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమామహేశ్వరి ,మైనార్టీ నాయకులు మైముద్ కస్తూరి పల్లి ,రేగడి మైలారం శ్రీను, బేడ బుడగ జంగం నాయకులు నర్సింలు ,మరియు ప్రజా సంఘాలు పాల్గొనడం జరిగింది.

## గురుకుల పాఠశాల మహిళా టీచర్లకు ఘన సన్మానం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం చౌదర్ పల్లి లోని గురుకుల పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం మహిళా టీచర్లకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ ఎన్ ఫౌండేషన్ చైర్మన్, వర్గల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి చిరస్మరణీయులని వారి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని మహిళ టీచర్లకు చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కడపల్ల నర్సింహారెడ్డి, చంటి,రోటరీ క్లబ్ చైర్మన్, సభ్యులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మానుకోట ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను విజయ వంతం చేయాలి

-తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ కారులు నందగిరి రజినీకాంత్, చిత్తారి,సోమన్న





మహబూబాద్ టౌన్ తెలంగాణ సేన జనవరి 3

ఈ నెల 19వ తేదీన మానుకోటలో జరిగే ఉద్యమ కారుల ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నందగిరి రజినీకాంత్ అడ్వకేట్, ఉద్యమకారుల పోరం రాష్ట్ర నాయకులు చిత్తారి, సోమన్న అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అడ్డుపడిన సీమాంధ్ర నాయకులను మనుకోటకు రాకుండా ఏవిదంగా అడ్డుకుని ఉద్యమకారులు ఐక్యంగా ఏవిదంగా ఉన్నారో అలాగే మన ఆత్మగౌరవం ,సంకేమం, కోసం ఉద్యమకారులందరు ఐక్యంగా జాతరాలగా మానుకోట రాళ్లను ముద్దాడి రావాలని పిలుపునిచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిపి స్టోలో పెట్టిన 250 గజాల స్థలం, జార్కండ్ తరహాలో పెన్షన్ సౌకర్యం 25000/, ఉద్యమ కారుల కు ఉద్యమ బంధు,ఉద్యమకారుల కు గుర్తింపు కార్డులు,10వెల కోట్లతో సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే గత పది సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకా రులను పట్టించు కున్న నాధు డే లేదని ప్రభుత్వం ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడుఆకుల సాంబరావు, రాష్ట్ర కార్యదర్శి అంగోతు వీరాసింగ్, ఉమ్మడి జిల్లా కోర్డినేటర్ రమేష్ , ఉమ్మడి జిల్లా మీడియా ఇంచార్జి నర్మెట యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీరు, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు బొట్ల పవన్, తదితరులు పాల్గొన్నారు

## సమాజానికి ఏదో ఒకటి ఇవ్వాలనుకున్న

- ఆదర్ల మహేందర్



రంగారెడ్డి, తెలంగాణ సేన న్యూస్ :

ఓ వైపు తెలంగాణా వాదం.. మరోవైపు బహుజన నినాదం... ఉద్యమమే ఊపిరిగా.. పోరాటమే శ్వాస గా నిత్యం ప్రజల కోసం ఆలోచిస్తూ అలుపెరుగని పోరుసలిపిన ఉద్యమ దివిటీ ఆదర్ల మహేందర్. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం సార్ల రావులపల్లి గ్రామానికి చెందిన ఆదర్ల మహేందర్ తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ విద్యార్థి వేదికలో చేరి స్వరాష్ట్ర ఆకాంక్షను పనికిపుచ్చుకుని రంగారెడ్డి జిల్లాలో విద్యార్థులను చైతన్యం చేసి ఉద్యమంలోకి తీసుకొచ్చారు. బహుజన వాదాన్ని ఒంటబట్టించుకున్న మహేందర్ బహుజన సైన్యం సంస్థ ద్వారా అణగారిణ ప్రజల వద్దకు వెళ్లి ఈ దేశానికి అంబేద్కర్, పూలే చేసిన సేవలను వివరించి రాజ్యాంగం ద్వారా రావాల్సిన హక్కుల సాధన కై కృషి చేశాడు. ఎన్నో కష్టాలు, బాధలు, కన్నీళ్లను చవిచూసిన మహేందర్ అంచలంచెలుగా స్వయంకృషిగా ఎదిగి నేడు అందరికి ఆదర్శం అయ్యాడు. సమాజం నాకు ఇవ్వడం కాదు... సమాజానికి నేనే ఏదోఒకటి ఇవ్వాలని సదుద్దేశ్యంతో ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ తన వంతు సహకారాన్ని అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు.. తెలంగాణ సేన తో ఆదర్ల మహేందర్ మాట్లాడుతూ తన చిన్న నాటి నుంచి ఎన్నో కష్టాలు అనుభవించానని, ఆ కష్టాలు ఎవరూ పడకూడదని అన్నారు. ఆపదలో ఉన్నవారికి తోచిన సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు.

## జనవరి 9న డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి

-దేశవ్యాప్తంగా రైతాంగ ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ పైండ్ల యాకయ్య



మహబూబాద్ రూరల్ (తెలంగాణ సేన) జనవరి 3

జనవరి 9న డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని అఖిలభారత యునైటెడ్ రైతు సంఘం (ఏఐయు కె ఎస్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. రైతు సంఘం ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపులో మహబూబాబాద్ మండలం కంబాలపల్లిలో నేడు పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ రైతు పంట కు గిట్టుబాటు ధర చట్టం చేయడంలో విఫలమైనాడని ఆరోపించారు. ఢిల్లీ రైతాంగ మహత్తర పోరాట తర్వాత ఉపసంహరించుకున్న నల్ల చట్టాలను దొడ్డిదారిలో అమలకు పూనుకోవటం దేశ రైతాంగాన్ని అవమానపరచటమేనని అన్నారు. ఈ పోరాటంలో 125 మంది రైతులు అమరులైనారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సాగు భూములకు రైతు భరోసా ఇవ్వాలని, సమగ్ర రుణమాఫీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు 200 రోజులు నిర్వహిస్తూ రోజుకు ఆరువందల వేతనం అందించాల ఆయన అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం సమగ్రంగా అమలు చేస్తూ పోడు భూములకు పట్టాలిఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, 10 ఎకరాల సాగు రైతులందరికీ ఇవ్వాలని ఆయన అన్నారు. డిమాండ్ డే ను విస్తృతంగా ప్రచారం చేసి 9న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా, జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు గలిగే పెంటయ్య, సురేష్,వెంకన్న,సైదులు,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి లో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాలు




డిసెంబర్ 3 హైదరాబాద్ తెలంగాణ సేన న్యూస్:

సావిత్రి బాయి పూలే 194వ జయంతి ఉత్సవాలు సావిత్రి బాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం తో ఘనంగా గా రవీంద్రబారతి లో నిర్వహించడం జరిగింది సావిత్రి బాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ బోయ గోపి మాట్లాడుతూ నేటి మహిళ లోకం సావిత్రి భాయ్ పూలే ని ఆదర్శం గా తీసుకొని సమాజ సేవలో మరియు మహిళ అభ్యున్నతికై పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రతి గ్రామ గ్రామ న సావిత్రి భాయ్ పూలే పుట్టుకు రావాలని కాంక్షించారు విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే గారి సతీమణి గౌరవ సావిత్రిబాయి పూలే గారి జయంతి (జనవరి 3)ని "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం"గా జరపాలని ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రజా ప్రభుత్వం కి ప్రజానీకం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ భాగయ్య, ఎం.బి. సి విద్యార్థి సంగం రాష్ట్ర అధ్యక్షులు బడేసావ్ సావిత్రి బాయి పూలే సి. ఈ. ఓ పరమేశ్వరి గౌడ్, బి. సి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంతులు రామ్మూర్తి గౌడ్, బి. సి పొలిటికల్ జాక్ ప్రెసిడెంట్ రాచాలా యుగేందర్ గౌడ్, బేక్కం వెంకట్, నవనీత, అడ్వాకేట్ మంజుల, రోజా నేత,హై కోర్ట్ అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ యాదవ్, బి. సి విద్యార్థి యువజన సంగం రాష్ట్ర కార్యదర్శి వేముల రఘు మరియు తదితరులు పాల్గొన్నారు

## రవీంద్ర బారతి లో ప్రేమ ఎంత మధురం సినిమా లాంచ్ కార్యక్రమం



డిసెంబర్ 3 హైదరాబాద్ తెలంగాణ సేన న్యూస్:

పి. వి బ్యానర్ లో పాయం శంకర్ హీరో గా తీసినటువంటి చిత్ర లంచ్ కార్యక్రమం ఘనంగా గా నిర్వహించడం జరిగింది హీరో పాయం శంకర్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రతి ఒక్కరికి తప్పకుండ నచ్చుతది అని ప్రతి ఒక్కరు చూడవాల్సిన సినిమా అని చూసి ఆదరిస్తారని పేర్కొన్నారు ఈ సినిమా హీరోయిన్, సినిమా నిర్మాత పాయం ప్రసన్న, కథ మాటలు సుమలత యాదవ్, కామెర మెన్ దుర్గ ప్రసాద్ కార్యక్రమంలో ప్రొఫెసర్ భాగయ్య, ఎం.బి. సి విద్యార్థి సంగం రాష్ట్ర అధ్యక్షులు బడేసావ్ సావిత్రి బాయి పూలే సి. ఈ. ఓ పరమేశ్వరి గౌడ్, బి. సి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంతులు రామ్మూర్తి గౌడ్, బి. సి పొలిటికల్ జాక్ ప్రెసిడెంట్ రాచాలా యుగేందర్ గౌడ్, బేక్కం వెంకట్, నవనీత, అడ్వాకేట్ మంజుల, రోజా నేత,హై కోర్ట్ అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ యాదవ్, బి. సి విద్యార్థి యువజన సంగం రాష్ట్ర కార్యదర్శి వేముల రఘు మరియు తదితరులు పాల్గొన్నారు

# సావిత్రీబాయికి సముచిత గౌరవమిచ్చిన కాంగ్రెస్ పార్టీ

**-బీసీల నేస్తం కాంగ్రెస్ హస్తం**
**-పదేళ్లు బీసీలను పట్టించుకోని బీఆరెస్ శంతన్ రామరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మహబూబాద్ టౌన్ తెలంగాణ సేన జనవరి 3

స్థానిక,సంస్థల్లో ,బీసీ రిజర్వేషన్లను ,కుదించిన ,పాపం, బీఅరెస్,దే, స్థానికసంస్థల్లో ,లబ్దికోసమే, కవితనోట, బీసీల ,పాట .బీసీల గురించి మాట్లాడే నైతికహక్కు బీఅరెస్ కు లేదు. శంతన్ రామరాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు. సావిత్రీబాయిపూలేకు సముచిత గౌరవమిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు అన్నారు. సావిత్రీబాయి 194వ. జయంతిని పురస్కరించుకుని స్థానిక పూలే జంక్షన్లో ఆమె చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీసీ సంఘ నాయకులు నలమాస విక్రమ్ అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శంతన్ రామరాజు పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జన్మదినాన్ని 'మహిళ ఉ పాధ్యాయ దినోత్సవంగా'' ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ గొప్పదనమని కృతజ్ఞతలు తెలిపారు. చదువే మనిషిని మనిషిగా చేస్తుందనే సత్యాన్వేషణలో ఎంతోమంది మహిళల జీవితాల్లో అక్షరదీపాన్ని వెలిగించిన ఘనత సావిత్రీబాయిదని పేర్కొన్నారు. సావిత్రీబాయిపూలె, జ్యోతిరావు పూలే తమ జీవితాల్ని విద్యావ్యాప్తి



కోసం త్యాగంచేసిన గొప్పమహనీయులని కొనియాడారు. వారిసేవలను గుర్తించిన రేవంత్ సర్కార్ రాష్ట్రంలో చదువుకు పెద్దపీట వేస్తోందన్నారు. శ్రీవిద్యను ప్రోత్సహిస్తూ, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి ఆత్మగౌరవ జీవనంలో ముఖ్యభూమిక పోషిస్తోందన్నారు. బీసీల నేస్తంగా మారిన కాంగ్రెస్ పార్టీని చూసి ఓర్వలేని బీఅరెస్ బీసీ ఉద్యమమంటూ కొత్తడ్రామాకు తెరలేపిందన్నారు. అందులో భాగంగానే ఇయాల కల్వకుంట్ల కవిత హైద్రాబాద్ లోని ఇందిరపార్కువద్ద బీసీల రణభేరి చేపట్టడం స్థానిక ఎన్నికల్లో లబ్దికోసమేనని ఎద్దేవాచేశారు. పదేండ్ల బీఅరెస్ పాలనలో బీసీలు అన్నిరంగాల్లో వెనుకబడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. నాడు ఇందిరా పార్కులో ప్రజానిరసనలను నిషేధించి ఇయ్యాల కవిత 42% బీసీల రిజర్వేషన్లకోసం అదే పార్కులో సభ నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థల్లో 34%ఉన్న బీసీల వాటాను 23%తగ్గించిన నీచచరిత్ర బీఅరెస్ దని ఆగ్రహం వెళ్లగక్కారు. బీసీ యువతకు లోన్లు ఇవ్వకుండా, ఉపాధి చూపకుండా బడ్జెట్లో ప్రకటించిన నిధులను సైతం ఖర్చుపెట్టని బీసీ ద్రోహి బీఅరెస్ అని దుయ్యబట్టారు. అధికారదాహంతో బీసీలను ఓటుబ్యాంకుగానే వాడుకున్న బీఅరెస్ అధికారం పోగానే బీసీ రాగాలు అందుకుందని అసహనం వెళ్లగక్కారు. అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీజేపి బీసీల ఉద్యోగాలు దొంగిలించిందన్నారు. ఏదేమైనా బీసీలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగట్టలేని దుస్థితిలో లేరనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. జనాభాలో సగానికిపైగా ఉండి ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా కేంద్ర,రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలిచిన బీసీలు తమవంతు సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలు తమహక్కుల సాధనలో భాగంగా ఐక్యతతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు నారాయణ్ సింగ్, రావిశెట్టి చంద్రశేఖర్, గుంజె హనుమంతు, నల్ల ఆవేత్ కుమార్, గుందోజు జలందర్, మేకల నరేష్, వరిపెల్లి సందీప్, పుట్ట విష్ణుమూర్తి, గంద్రాతి మల్లేష్, కొండి సాయికిరణ్ నేత తదితరులు పాల్గొన్నారు.

# అందరి కి 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- వి వి నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు**
**- పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ**




ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వివేకానంద నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు, విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ 2025 ఆంగ్ల నూతనసంవత్సర కాలంలో మీరు నిత్యనూతన ఉత్సహం తో, చిరునవ్వుతో ఉండాలని, మీ జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని, మీరు చేయబోయే ప్రతీ కార్యం లో మీకు విజయం సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ?మీకు? మీ కుటుంబసభ్యులకు 2025 ఆంగ్ల ?నూతన సంవత్సర శుభాకంక్షాలు గాంధీ తెలియచేసారు.

# చదువుకుంటున్న ప్రతి మహిళకు ఆదర్శం సావిత్రి బాయి పూలే

పోచంపల్లి, తెలంగాణ సేన న్యూస్ :

ఈ దేశంలో మహిళలకు చదువుకునే హక్కు ఉందని చాటిచెప్పి ఎందరో మహిళలను విద్యావంతుల్ని చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్. పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా పోచంపల్లి నారాయణగిరి మోడల్ స్కూల్లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ 1831 లో మహారాష్ట్ర లో జన్మించిన సావిత్రి బాయి పూలే ఈ దేశ మొదటి మహిళ టీచర్ గా ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా మార్చిందని, భర్త మహాత్మా జ్యోతిరావు పూలే దగ్గర చదువు నేర్చుకొని, ఆడవాళ్ళు ఒంటింటికె పరిమితము కావాలనే సంప్రదాయాలను బద్దలు కొట్టి తను చదువుకొని బయటికి వచ్చి తనలాగే మిగతా ఆడవాళ్ళు కూడా చదవాలని టీచర్ అయ్యి, ఎందరో ఆడవాళ్ళని చైతన్యం చేసి వారికి చదువు నేర్పింది, చదువు చెప్పడానికి వెళ్తుంటే రోడ్డు మీద దారి కాసి ఆమెపై పేడ నీళ్లు చల్లినా , అవమానంతో కృంగి పోకుండా




ధైర్యంగా ముందుకు వెళ్లిన గొప్ప మహిళ, కేవలం మహిళా విద్య గురించే కాక, ఆమె మానవ హక్కుల గురించి స్త్రీలను చైతన్యం చేసేందుకు 1852లో మహిళ సేవా మండల్ అనే మహిళ సంఘాన్ని స్థాపించిందని, వితంతు గర్భిణీలకు 1853లో ఒక గృహాన్ని ఏర్పాటు చేసి వారి బాగోగులు దగ్గరుండి చూసుకునేవారని, బ్రాహ్మణీయ, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ రద్దుకై 1873 సెప్టెంబర్ 23న తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్ ప్రారంభించారని,పి.వై. ఎల్., పి.డి.ఎస్.యూ. ఇంకా కొన్ని ప్రజా సంఘాలు ఎన్నో ఏండ్లుగా జనవరి 3ని సావిత్రి బాయ్ పూలే గుర్తుగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించాలని కోరుతున్నా ఆమె కృషిని పట్టించుకోలేదు, నిన్న తెలంగాణ ప్రభుత్వం జనవరి 3ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా మర్చినందుకు సంతోశిస్తున్నామని, అదే విదంగా దేశ వ్యాప్తంగా జనవరి 3ని మహిళా టీచర్స్ డే గా ప్రకటించాలని మేం డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఇంచార్జి ఇక్రముల్లా, సతీష్ అగర్వాల్, స్వప్న , పోతగల నర్సింహ, నరేష్, ప్రశాంత్, భాస్కర్, అరవింద్, అన్వర్, బాలు, కరుణాకర్, రాము మరియు స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనారిటీ జూనియర్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




కామారెడ్డి పట్టణంలో గల మైనారిటీ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజు సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలీ సావిత్రి భాయి ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఆమె గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాలలో మహిళా అధ్యాపకురాలు షహనా బేగం ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 110 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

హైదరాబాద్ నుంచి ముంబాయికి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న 110 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. శుక్రవారం సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసులు నిర్వహించిన మెగా వెహికల్ చెకింగ్ లో సుమారు 30 లక్షల విలువ గల 110 కిలోల నిషేదిత ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం శుక్రవారం తెల్లవారుజామున జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ కాశీనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాద్ రావ్, చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, సబ్-డివిజన్ సిబ్బందితో కలిసి జహీరాబాద్ శివారులో గల పాత ఆర్టీవో చెక్ పోస్ట్ సమీపంలో ఎన్.హెచ్.65 బై పాస్ రోడ్డు పై మెగా వెహికిల్ చెకింగ్ చేస్తుండగా హైదరాబాద్ నుంచి ముంబై వైపు వెళ్తున్న ఒక కారును ఆపడానికి ప్రయత్నించగా ఆ కార్ డ్రైవర్ తన కారును ఆపకుండా పారిపోతూ%ి% కొద్ది దూరం వెళ్ళి కారును వదిలి–అందులో ముగ్గురు వ్యక్తులు పారిపోగా, ఇద్దరు వ్యక్తులు



పట్టుకోవడం జరిగిందని తెలిపారు. జహీరాబాద్ శాంతి నగర్ కు చెందిన మహమ్మద్ అక్బర్, మహమ్మద్ సల్మాన్ లను అరెస్టు చేయగా, వీరి అన్న ఇస్మాయిల్ అతని అనుచరులు మహబూబ్, రజాక్ లు పరారీలో ఉన్నారని తెలిపారు. అక్రమంగా గంజాయి తరలింపును నవాజ్, షబ్బీర్ ల ఆదేశానుసారం, వారు ఇచ్చిన మారుతి షిఫ్ట్ కార్ నెంబర్ ఎంహెచ్43ఎక్స్4796 గల దానిలో ఒరిస్సా బోర్డర్ ఉండి 110 కిలోల ఎండు గంజాయిని తీసుకొని వస్తూ ఉండగా, నవాజ్, షబ్బీర్ ముందు సిల్వర్ కలర్ ఇన్నోవా కారులో సిగ్నల్ ఇస్తూ వెళు–ండగా వారిని వెంబడిస్తూ ముంబైకి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని తెలిపారు

# నేటి మహిళలు సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

**-ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఆనాడు భారతదేశ ప్రజలు స్త్రీల పట్ల చిన్న చూపు చూస్తున్న తరుణంలో సమాజాన్ని ధిక్కరించి చదువునే ఆయుధంగా మలుచుకొని, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి ఫూలే అని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని కేబి కాంప్లెక్స్ లోని టీటీడబ్ల్యూఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకల్లో పాల్గొని, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. స్త్రీ హక్కుల కోసం, మహిళల అభివృద్ధి చదువుతోనే సాధ్యమవుతుందని, సొంతంగా పాఠశాలను నెలకొల్పి మహిళలకు ఉచిత విద్యను అందించడంలో సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిబాపూలే ఎనలేని కృషి చేశారన్నారు. వారు చేసిన కృషిని గుర్తించి నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది జనవరి 3 సావిత్రిబాయి ఫూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా



జరుపుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పెరుగుతున్న టెక్నాలజీను దృష్టిలో ఉంచుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. చదువుకుంటే సమాజంలో గుర్తింపు ఉ ంటుందని, పురుషులతో సమానంగా పోటీ పడాలన్నారు. తాను కష్టపడి చదివి ఎన్నో కష్టాలను ఎదురుకుంటూనే, పేపర్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన ప్రయాణాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆ పాఠశాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి!!

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు లి కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ఇంచార్జ్ కుమ్మరి యాదగిరి పాల్గొని సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మహిళ ఇంచార్జి చిల్వరి సవిత తో కలసి పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా బిసి రాజ్యాధికార సమితి ఇంచార్జ్ కుమ్మరి యాదగిరి మాట్లాడుతూ 1831 జనవరి 3న లక్ష్మీబాయి ఖండవజీ దంపతులకు బొంబాయి రాష్ట్రం, సతారా జిల్లా, నాయగావు గ్రామంలో, వెనుకబడిన కులం (బి.సి) లో జన్మించి 12 సంవత్సరాల నాటికి జ్యోతిబాపూలే (చిన్ను బాయి - గోవిందరావు పూలే దంపతుల కుమారుడు) తో వివాహం జరిగింది. 1842లో జ్యోతిబాపూలే వద్ద చదువు నేర్చుకోవడం "మనుధర్మ శాస్త్రం"విసిరి వేయబడిన శూద్ర, అతిశూద్ర స్త్రీలకు విద్య ఎంత అవసరమో గుర్తించి ఎన్నో బాలిక దళిత పాఠశాలల స్థాపన చేసి వారి ఉపాధ్యాయునిగా పనిచేసే భారత విద్యా వెలుగును నింపిన వెలుగు దాత అని అన్నారు. మన దేశంలో నెలకొన్న అసమానతల కారణంగానే భారతదేశం వెనకబడి పోయిందని గుర్తించిన సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే దంపతులు కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం పాటుపడ్డారు కొందరు స్వార్థపరుల తప్పుడు ఆలోచనల కారణంగానే ఈ దేశంలో కుల వ్యవస్థ నెలకొందని గుర్తించిన జ్యోతిబా పూలె, సావిత్రిబాయి పూలే. దేశంలో స్త్రీల విద్య కోసం పాటుపడిన మహనీయాలు చదువుతల్లి సావిత్రి బాయ్ పూలే అని కొనియాడారు సమానత్వము సాధికారత కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావురాలు అని వారన్నారు సత్యశోధన స్థాపించి సమ సమాజ స్థాపన కోసం సమానత్వ కోసం పాటుపడిన తల్లి సావిత్రిబాయి పూలే అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల మహిళా ఇంచార్జ్ చిలువరి సవిత అశోక రాజ్ గారు



మాట్లాడుతూ 1848 జనవరి 1 దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల బిడే గృహం (బుధవారు పేట, పూణే) లో స్థాపించారు. మహర్వాడ, హడ, ఓతూరు, దళితవాడ, కాసాబా, నాయగావు , సివరలు, శాపవాడ అంజీరవాడి మొదలగు ప్రాంతాలలో (1848-1851) కేవలం మూడు సంవత్సరాలలో 70 బాలికల పాఠశాలలో స్థాపించారంటే విద్యా వ్యాప్తికి వారి జీవితాలను పణంగా పెట్టాలంటే అతిశయోక్తి కాదు నేటి ప్రభుత్వాలు ఒక పాఠశాలను స్థాపించడానికి ఎన్నో వీర ప్రయాసలకు రాజకీయ ఒత్తిళ్లకు బలవుతుందని చెప్తుంటే మరి తరతరాలు చదువుకు దూరమైన మహిళ విద్యా ఉద్యమానికి పూలే దంపతులు అగ్రకుల భావజాలం కలిగిన సమాజం నుండి ఎన్ని కష్టాలు పడి ఉండవచ్చావో ఊహించండి అని అన్నారు. ఈ సందర్భంగా పిట్లం మండల విద్యాధికారి దేవి సింగ్ గారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే విద్యను నేర్పడానికి వెళ్ళినప్పుడు మార్పులు భరించని సనాతన మూరు?లు (మనువాదులు) అసహ్యకరమైన (బురద, పెండ) వస్తువులతో దాడి చేసిన ప్రతిసారి ఓపికతో భరించి రెండు జతల బట్టలను సంచిలో దాచుకొని వెళ్లి పాఠశాలకు చేరుకున్నాక దుస్తులు మార్చుకొని విద్యను నేర్పించిన సహన మూర్తులు . ఈ కార్యక్రమంలో మండల, బీసీ నాయకులు అశోక్ రాజ్, సంతోష్ ఎర్ర రమేష్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనుల కు భూమి పూజ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే

పిట్లం మండల కేంద్రంలో సి.సి. రోడ్డు నిర్మాణం కోసం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు భూమి పూజ చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ లో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పిట్లం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆ మహనీయురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సావిత్రిబాయి పూలే గారి జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగా హనుమాన్లు మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ మోహన్



రెడ్డి రామ్ రెడ్డి ఏనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి కుమ్మరి రాములు డిసిసిబి చైర్మన్ సాయి రెడ్డి దయానంద్ శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ పదవిలో చేసిన సేవలు అభివృద్ధి పనులు చేయడానికి ముందుకొస్తున్న యువ నాయకుడు

జన్నారం మండల పట్టణ ప్రజల ప్రథమ పౌరుడిగా చేసిన సేవలు, అభివృద్ధి పనులు చేయడానికి మరోసారి పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా చేసిన యువ నాయకుడు మాజీ తాజా సర్పంచ్ జక్కు భూమేష్ ముందుకొస్తున్నారు. గ్రామంలో గత సర్పంచ్ పదవి కొనసాగిస్తున్నప్పుడు కరోనా వైరస్ వ్యాధితో ప్రపంచ ప్రజలు అల్లాడుతూ మృత్యువాత పడుతున్న సమయంలో, గ్రామ ప్రజల కరోనా వైరస్ వ్యాధిన పడకుండా ప్రథమ పౌరుడిగా తమ వంతు సహకారం గ్రామ ప్రజలకు అందించారు. అదేవిధంగా మండలంలోని పోనకల్ మేజర్ గ్రామపంచాయతీలోని 14 వార్డులలో పలు వార్డులకు డ్రైనేజీలు, సిసి రోడ్లు కోసం పై అధికారులతో మాట్లాడి నిర్మించి ప్రారంభించారు. పట్టణ ప్రజల అండదండలు కూడా ఉన్నాయని మాజీ సర్పంచ్ తెలుపుతున్నారు. రిజర్వేషన్ కలిసివస్తే మేజర్ గ్రామపంచాయతీ పోటీలో ఉంటానని ధీమాగా చెప్తున్నారు.



మండలంలోని పట్టణ ప్రజలు కూడా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచిగా పోటీకి మేమున్నామని ముందుకు వస్తున్నారు. అవకాశాలు ఎవరికి దక్కుతాయని మేజర్ గ్రామపంచాయతీలో ఓటర్లు, ప్రజలు అనుకుంటున్నారు. జన్నారం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా ఈ గ్రామ ప్రథమ పౌరునిగా ఉంటారనేది వేచి చూద్దామని గ్రామ ప్రజలు తెలుపుకుంటున్నారు. గతంలో చేసిన సేవలు, అభివృద్ధి పనులు గ్రామ ప్రజలు అర్థం చేసుకొని, రిజర్వేషన్ కలిసి వస్తే మాజీ ప్రథమ పౌరుడు అయిన జక్కు భూమేష్ నే గెలిపించుకోంటరని గ్రామ ఓటర్లను కోరుకుంటున్నారు.

# బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల పార్టీ అధ్యక్షుని ఎన్నికల అభిప్రాయ సేకరణ



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బీజేపీ మండల కార్యాలయంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం మండల స్థాయిలో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ నుండి అబ్జర్వర్ గా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్,ఎన్నికల అధికారిగా గుజ్జుల సురేందర్ రెడ్డి,పాల్గొని మాట్లాడుతూ బీజేపీ పార్టీలో మాత్రమే సామాన్య కార్యకర్తకు కూడా అత్యంత ఉన్నతమైన స్థానం లభిస్తుందని,కార్యకర్తలే పార్టీ యొక్క బలమని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గ్రహించాలని అన్నారు.ఈ సంస్థాగత ఎన్నికలలో గెలిచినవారు పార్టీ కార్యకర్తలందరిని కలుపుకొని పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో దాసోజు బిక్షమా చారి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,భాస్కర నర్సింహా వంగరి రఘు,సాగర్ల లింగయ్య, దాసోజు వెంకటాచారి ,నందగిరి జగత్ కుమార్, సంగిశెట్టి లక్ష్మినారాయణ, జక్కర్తి బిక్షం, బండమీది కిరణ్, గొల్లూరి యాదగిరి, ఉష్కాగుల గిరిబాబు గౌడ్, సంపతి సుధాకర్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్, కోడూరు బీరప్ప,అంగోతు హాతీరామ్ నాయక్,ఏనుగు బుచ్చి రెడ్డి,గూడూరు ఇంద్రసేనా రెడ్డి,కట్కూరి వెంకటేష్,బూాన శీను,నర్రి నర్సింహా,గోధుమగడ్డ వెంకట్ రెడ్డి,గూడూరు మంజునాథ్ రెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్,సూరపల్లి శివాజీ, చిలువేరు వెంకటేష్,ఆత్కూరి రాములు, ఊడుగు నాగరాజు,సుర్వి సురేష్ గౌడ్,గోధుమగడ్డ జంగారెడ్డి,వంటల గణేష్ యాదవ్,గొల్లూరి సాయి సాగర్,జర్పుల వినోద్ నాయక్,తంగేళ్ల సత్తయ్య,కొర్ర నరేందర్,పార్టీ క్రియాశీల సభ్యులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**-రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి**



సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా 25వ రోజు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సేవలు మరువలేనివని గత కొన్ని రోజుల నుంచి చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రభుత్వం గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరినారు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ సంఘం మద్దతు ఉంటుందని అని అన్నారు జిల్లా ఉపాధ్యాయుల ఐక్యవేదిక కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి మానాలని విద్యా బోధన బంద్ అయిన ఎమ్మార్సీలకు తాళాలు పడిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సందర్భంగా టీపీటీఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ రాబోయే క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యలు లేవనెత్తి పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. టి టి ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు లింగం, యస్ సి, యస్ టీ సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు ప్రవీణ్ - సంగయ్య,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎంసీ ప్రభాకర్, టిపిఆర్ టు జిల్లా అధ్యక్షులు అంబిర్ మనోహర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజ్యం, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కుశాల్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, బార అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, క్యాతం సిద్ధిరాములు, ప్రాథమిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు పందిరి రాజేష్, యు ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీహరి, సత్యం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు యాదయ్య, అయ్యల సంతోష్, ఉపాధ్యాయ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు ఉపాధ్యాయ సంఘాల జాక్టో కామారెడ్డి శాఖ సమగ్ర శిక్ష కుటుంబ సభ్యులు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తిస్థాయి మద్దతు తెలుపుతూ వారి డిమాండ్ ను ప్రభుత్వము పరిగణలోకి తీసుకొని తక్షణమే పరిష్కరించాలని జిల్లా శిబిరం వేదికగా డిమాండ్ చేశారు. జిల్లా సంఘం అధ్యక్షులు సత్యనారాయణ నాయకులు సంపత్, వాసంతి, రాములు, సంతోష్ రెడ్డి,వనజ, కాళిదాస్, వీణ,మాధవి,శైలజ, సంధ్య,దినేష్, జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు

# భారత్ లో తొలి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే



ఆధునిక భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సామాజిక సంఘసంస్కర్త, మహిళ అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృ స్వామిక పీడలపై పోరాడిన వీరనారి సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అనే జ్యోతిరావు పూలే సామాజిక సంఘసంస్కర్త మండల కార్యదర్శి కోడూరు వెంకట్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే సామాజిక సంఘసంస్కర్త మండల కార్యదర్శి కోడూరు వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి బీసీ , ఎస్టీ యువ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ మహిళా విద్యకు అద్యురాలుగా నిలిచి, సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించడం అభినందనీయమన్నారు. భారత సమాజంలో చారిత్రత్యకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని పేర్కొన్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయ కమన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే ఆమె సతీమణి సావిత్రిబాయి పూలే చేసిన సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు అల్లపు శ్యాంసుందర్ , బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఆగపాటి రాజు, అవినాష్ నాయక్, పులి సాంబయ్య, రవి, రామకృష్ణ, శ్రీనివాస్, కోడిగుడ్ల నాగేష్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయతొలిఉపాధ్యాయురాలు, వీరనారి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల



ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గట్టు మండలం కేంద్రంలో ప్రిన్సిపాల్ ఎం హృదయ రాజు ఆదేశం మేరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్కె కే ఎస్ డి రాజు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఇట్టి కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడుతూ భారతీయ విద్య ఉద్యమం తలపెట్టిన తొలి వీరనారి మనదేశంలో మొట్టమొదటిసారి పాఠశాలను స్థాపించిన భారతీయ శిరోమణి చీకట్లో మగ్గుతున్న మహిళల స్వేచ్ఛకు పూల దారులు వేసిన వీరవనిత కనీస హక్కులను కాల రాస్తుంటే పోరాడిన ఉద్యమ,ప్రభాత ప్రగతిశీల సావిత్రిబాయి పూలే జన్మదినం తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర ఓనమాలు దిద్ది ఉన్నత విద్యను అభ్యసించి భర్త అడుగుజాడలో నడుస్తూ చదువు నేర్పేందుకు కంకణం కట్టుకున్న తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అవమానాలను ఎదుర్కొని అసమానతలను అధిగమించి సమరస్యతను నెలకొల్పిన మహిళా మూర్తి పితృస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించి స్త్రీల అభ్యున్నతికి పాటుపడ్డ మహిళా చైతన్య దీపిక స్త్రీ జాతికే ఆణిముత్యం భావితర స్త్రీ మూర్తులకు ఆదర్శ మహిళమణీ స్ఫూర్తి ప్రదాత అలాంటి గొప్ప ఆదర్శ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆదర్శాలను ఆచరించాలి ఆశయాలను సాధించాలి అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలోఇట్టి కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె ఎస్ డి రాజు , రాజగోపాల్ ,మహేష్, రాఘవేంద్ర , దిలీప్ కుమార్, రంగస్వామి, భరత్ కుమార్ , శ్రీజ, సుప్రజ, విష్ణు ,అంజి ,శేఖర్ , అధ్యాపకేతర సిబ్బంది మణెమ్మ, గోపాల్ ,రమేష్, మోహన్, నరసింహ,విద్యార్థిని విద్యార్థులు, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ మాదిగ ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షులు బలిగేరా ఏసన్న మాదిగ పాల్గొన్నారు

# గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.



గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గీత కార్మికుల ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వృత్తి పరంగా గీత కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ విషయమై ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళినా ఎలాంటి ఫలితం లేకుండా పోతుందన్నారు. ప్రమాదవశాత్తు గాయాలపాలైన, మృతి చెందిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్గ్రేషియాను వెంటనే చెల్లించాలన్నారు. అలాగే ఎక్స్గ్రేషియా డబ్బులను కూడా పెంచాల్సిందిగా ప్రభుత్వాని విజ్ఞప్తి చేశారు. సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘ బలోపేతానికి ప్రతి గౌడ కులస్తుడు పాటు పడాలన్నారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. యాదాద్రి బోనవగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్, గిలకత్తుల రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్నగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లూరి సత్తన్న, నారగోని అంజయ్య, జనగం రవిందర్, మారగోని రమేష్, కొంపెల్లి శ్రీనివాస్, కాసుల సత్యనారాయణ, పంతండి వెంకన్న, బొడ్డు శంకర్, ఉయ్యాల మల్లేష్, కొంపెల్లి సైదులు, పంజాల మంగమ్మగౌడ్లు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి, కేక్ కట్ చేసి194 వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, గౌరవాధ్యక్షుడు పోలు శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. మహిళ అభ్యుదయ కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్య అభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబా పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసినారన్నారు. జ్యోతీరావ్ పూలే సతీమణి సావిత్రిభాపులే కులమతాలకు అతీతంగా విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న, పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి సకల హక్కుల కోసం పోరాటం చేయట సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, సావిత్రిబాయి పూలే జయంతిని జనవరి 3న మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, కోశాధికారి కదలి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, పట్టణ ముఖ్య సలహాదారుడు రామసాని శేఖర్, మందమర్రి మండల అధ్యక్షుడు కుదిరె అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బెర వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ దేవలపల్లి ప్రభాకర్, ఎదులపురం రాజు, పోలు సంపత్ గాండ్ల సంజీవ్, మాడగొని శంకర్, పోలు కుమార్, కొక్కుల సారంగపాణి, గట్ల సారంగపాణి, స్వచ్ఛంద సేవా అధ్యక్షులు ఇబ్రహీం, సుందిళ్ల రాజయ్య, బేర రమేష్, రమేష్ లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు

**- మహిళా అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే..**

**-ఊర్కోండ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు**



కల్వకుర్తి మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి కుల వివక్షత పితృ స్వామిగా పీడల పై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఊర్కొండ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు కల్వకుర్తి మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.మహిళల విద్యకు ఆధ్యురాలిగా నిలిచి, సమానత్వం కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం హర్షించదగిన విషయమని, సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని అన్నారు. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయం – అంతర్జాతీయం

## రాష్ట్ర హెూదా త్వరగా పునరుద్ధరించాలి జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా



శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహెూదాను త్వరగా పునరుద్ధరించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా డిమాండ్ చేశారు. 2019 నుంచి అమలవుతున్న పోలీస్ వెరిఫికేషన్‌ను సులభతరం చేయాలని, 'ఉగ్రవాది కొడుకును ఉగ్రవాదిగా పరిగణించకూడదు' అని పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఒమర్ అబ్దుల్లా గురువారం తొలిసారి విలేకరుల సమావేశం నిర్వహించారు. 'ఒక రాష్ట్ర ప్రభుత్వంగా చాలా చేయవచ్చు. కానీ కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వంగా కాదు. మాకు మళ్లీ రాష్ట్ర హెూదా కావాలి' అని ఆయన అన్నారు. భద్రతాపరమైన విషయాల్లో కేంద్ర పాలిత ప్రభుత్వం పాత్ర చాలా పరిమితంగా ఉంటుందని అన్నారు. 2019లో నుంచి ఈ ప్రాంతంలో కఠినమైన పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియ అమలవుతుందని, దీన్ని సులభతరం చేయాలని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే సిఐడి చీఫ్‌తో మాట్లాడినట్లు చెప్పారు. సెలవుల జాబితా నుంచి షేక్ అబ్దుల్లా జయంతిని తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నుంచి 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు.

## న్యూయార్క్ నైట్ క్లబ్ వద్ద కాల్పులు

న్యూయార్క్ : న్యూ ఆర్లీన్స్ నరమేధం నుంచి తేరుకోక ముందే అమెరికాలో మరో దారుణం చోటు చేసుకుంది.. బుధవారం న్యూయార్క్ నైట్ క్లబ్ వెలుపల జరిగిన కాల్పుల్లో 10మంది గాయపడినట్లు న్యూయార్క్ పోలీసులు తెలిపారు. న్యూ ఆర్లీన్స్‌లో వేడుకల సందర్భంగా సైబర్ ట్రక్కును జనం మీదకు పోనిచ్చిన ఘటనలో మృతుల సంఖ్య 15కు పెరిగింది. దాడికి పాల్పడిన వ్యక్తిని 42 ఏళ్ల జబ్బార్‌గా గుర్తించారు. అతను ఓ డ్రైవర్ అని, ఐసిస్ నుంచి ప్రేరణ పొందాడని పోలీసులు తెలిపారు. ఆర్లీన్స్‌లో దాడిని ఫ్రాన్స్, బ్రిటన్, చైనా, ఉక్రెయిన్, ఇయు, జర్మనీ, ఇజ్రాయిల్, టర్కీ, భారత్‌తో సహా పలు దేశాలు ఖండించాయి. మణిపూర్‌లో ఏడాదికిపైగా సాగుతున్న మారణ హెూమంపై ఎలాంటి స్పందన లేని ప్రధాని నరేంద్ర మోడీ ఆర్లీన్స్ ఘటనను వెంటనే ఖండిస్తూ ప్రధాని గురువారం ఒక ప్రకటన విడుదలజేశారు. బుధవారం రాత్రి 11.15 గంటల సమయంలో న్యూయార్క్‌లోని క్వీన్స్ ప్రాంతంలోని నైట్‌క్లబ్ వద్దకు నలుగురు దుండగులు కాలి నడకన వచ్చి బయట వేచి ఉన్న 16–20 ఏళ్ల వయసు గల 15 మందిపై 30 రౌండ్లు కాల్పులు జరిపారు. అనంతరం వారు కాలినడకన కొంత దూరం వెళ్లి అక్కడి నుంచి నేమ్ ప్లేట్ లేని సెడాన్ కారెక్కి పారిపోయారని న్యూయార్క్ పోలీస్ గస్తీ బృందం చీఫ్ ఫిలిప్ రివెరా గురువారం మీడియాకు తెలిపారు. ఇటువంటి విచ్చలవిడి హింసను సహించేది లేదని రివెరా హెచ్చరించారు. అయితే, ఇది తీవ్రవాద చర్య కాదని, కానీ కాల్పులకు కారణమేమిటన్నది తెలియరాలేదని చెప్పారు. అంతకుముందు లాస్‌వేగాస్‌లోని ట్రంప్ ఇంటర్నేషనల్ హెూటల్ ప్రధాన గేటు వద్ద పేలుడు సైబర్ ట్రక్కు పేలి పెద్దయెత్తున మంటలు వ్యాపించాయి. కొత్త సంవత్సరం ప్రారంభపు రోజున చోటుచేసుకున్న ఈ మూడు ఘటనలతో అమెరికన్లు బెంబేలెత్తుతున్నారు.



## తాజా దాడుల్లో 52మంది పాలస్తీనియన్ల మృతి

గాజా : నిర్వాసితులు తల దాచుకున్న శిబిరాలను వదిలిపెట్టకుండా విచక్షణారహితంగా ఇజ్రాయిల్ ఆర్మీ గాజావ్యాప్తంగా కొనసాగిస్తున్న బాంబు దాడుల్లో గురువారం ఉదయం నుండి 52మంది మరణించారు. సురక్షిత, మానవతా జోన్‌గా ప్రకటించిన అల్ మావసి శిబిరంపైనా ఆర్మీ బాంబు దాడులు జరిపింది. ఈ దాడిలో 12మంది పాలస్తీనియన్లు మరణించారు. పశ్చిమ గాజా నగరమైన లాబాబిడి జంక్షన్‌కు సమీపంలో జరిగిన దాడిలో ముగ్గురు మరణించారు. దక్షిణ ఖాన్ యూనిస్ నగరంలో హెూం శాఖ భవనంపై జరిగిన దాడిలో ఆరుగురు చనిపోగా, పలువురు గాయపడ్డారు. తాజాగా మరో చిన్నారి చలి పులికి చిక్కి కన్నుమూసింది. దీంతో ఇప్పటివరకు ఇలా మరణించిన చిన్నారుల సంఖ్య 8కి చేరింది. దాడుల కారణంగా ఇల్లూ వాకిలి పోగొట్టుకుని వీధుల పాలై శిబిరాల్లో తల దాచుకుంటున్న వేలాది కుటుంబాలు తీవ్రంగా వున్న చలికి తట్టుకోలేక ఇబ్బందుల పాలవుతున్నాయి. భారీ వర్షాలు ముంచెత్తినపుడు కూడా ఇదే రకమైన పరిస్థితి నెలకొంది. కేవలం ప్లాస్టిక్ పరదాలతో ఉన్న శిబిరంలో తల దాచుకోవడం వల్ల చలిగాలులను పిల్లలు తట్టుకోలేకపోతున్నారని, ఇప్పటికే ప్రజలు ఈ దాడులతో బలహీనపడిన పడిన నేపథ్యంలో శీతల గాలుల వల్ల తలెత్తే ముప్పులను సమర్ధవంతంగా ఎదుర్కోలేకపోతున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 15మాసాలుగా కొనసాగుతున్న దాడుల్లో గాజాలో 45,581మంది మరణించగా, 1,08,438మంది గాయపడ్డారు.

## 'అన్నా యూనివర్శిటీ' కేసు రాజకీయం చేయొద్దు



చెన్నై : అన్నా యూనివర్శిటీ లైంగిక వేధింపుల కేసులో మహిళలకు జరుగుతున్న అన్యాయంపై ఆందోళన వ్యక్తం చేయడానికి బదులు రాజకీయం చేస్తున్నారని మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.వేల్మురుగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెలలో యూనివర్శిటీకి చెందిన 19 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థినిపై కేంపస్‌లో జరిగిన దాడికి సంబంధించిన కేసులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయో ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. పట్టాలి మక్కల్ కచ్చి (పిఎంకె) మహిళా విభాగం నిరసనకు పోలీసులు అనుమతి నిరాకరించడాన్ని ఆ పార్టీ తరపు న్యాయవాది కె బాలు ప్రస్తావించినప్పుడు న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. మీడియా దృష్టిని ఆకర్షించే లక్ష్యంతో ఆందోళన చేస్తున్నారని, సమస్యపై నిజమైన ఆందోళనతో నిరసన తెలపడం లేదని అన్నారు. మీడియా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని, గత నెలలో ఈ సంఘటన వెలుగులోకి వచ్చినప్పటి నుంచి టివి న్యూస్ ఛానళ్లలో 'మీడియా విచారణ' జరుగుతుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మీడియా ఈ సమస్యపై రిపోర్టు చేయకూడదని తాను చెప్పడం లేదని, వారు చేస్తున్న విధంగా కాదని అన్నారు. ఒక హైకోర్టు జడ్జిగా ఈ విషయం చెప్పడం లేదని, ఒక సామాన్య మనిషిగా తన వేదనను వ్యక్తం చేస్తున్నానని జస్టిస్ వేల్మురుగన్ తెలిపారు. 'లింగం, కులం మొదలైన వాటి ఆధారంగా వివక్ష కొనసాగుతున్న ఈ యుగంలో జీవించడానికి నేను సిగ్గు పడుతున్నాను. మనమందరం సిగ్గుపడాలి. కచ్చితంగా చెప్పాలంటే మనమందరం అలాంటి నేరాలలో సహ నిందితులం' అని వ్యాఖ్యానించారు.

## ట్రంప్ హెూటల్ భవనం ఎదుట పేలుడు..





లాస్ ఏంజెల్స్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌కి చెందిన అంతర్జాతీయ హెూటల్ భవనం ఎదుట బుధవారం పేలుడు జరిగింది. టెల్సా సైబర్‌ట్రక్ కారులో అమర్చిన పేలుడు పదార్థం పేలిందని, ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించగా, ఏడుగురికి స్వల్ప గాయాలైనట్లు లాస్ వెగాస్ షెరిఫ్ మీడియాకు తెలిపారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించామని అన్నారు. హెూటల్ భవనం ఎదుట ఎలక్ట్రిక్ కారులో మంటలు వస్తున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. పేలుడు ఘటనపై అధ్యక్షుడు బైడెన్ స్పందించినట్లు వైట్‌హౌస్ ఓ ప్రకటనలో తెలిపింది. అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులకు ఆదేశించినట్లు వెల్లడించింది. న్యూఆర్లీన్స్‌లోని కెనాల్, బోర్బన్ వీధిలో న్యూ ఇయర్ వేడుకలపై దుండగుడు కారుతో తొక్కించిన ఘటన మరువక ముందే ఈ ఘటన జరిగింది. కారుతో వీలైనంత మందిని తొక్కించడంతో పాటు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.

## కక్ష కట్టిన కేంద్రం రైతు సంఘాల విమర్శ

న్యూఢిల్లీ : తమ ఆందోళన ఎంతకాలం కొనసాగుతుందనేది కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఆధారపడి ఉంటుందని సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) స్పష్టం చేసింది. రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరాహార దీక్ష గురువారం 38వ రోజుకు చేరుకుంది. ఆయన ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కోసం తన జీవితాన్ని పణంగా పెట్టారని రైతు నేత అభిమన్యు కోహర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను నెరవేరిస్తే, ఆందోళన నిలిపివేస్తామని అన్నారు. పార్లమెంటరీ ప్యానెల్ ఎంఎస్‌పికి చట్టపరమైన హామీని సిఫార్సు చేసినా ఇంకా ఎందుకు తటపటాయిస్తున్నారు? రైతులతో ఎందుకు చర్చించడటం లేదు అంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. రాజ్యాంగ సంస్థలను ఎల్లప్పుడూ గౌరవిస్తామని అన్నారు. దల్లేవాల్ ఆరోగ్యం విషమంగా ఉందని, కొన్ని నిమిషాల పాటు స్పృహ తప్పి పడిపోయారని, అయినప్పటికీ ఉన్నత న్యాయస్థానంలో విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కనెక్ట్ అవ్వడానికి ముందుకొచ్చారని తెలిపారు. "ఎంఎస్‌పికి చట్టపరమైన హామీని పార్లమెంటరీ ప్యానెల్ కూడా సిఫార్సు చేసింది. దానిని అమలు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని మాత్రమే మేము చెప్పాం" అని ఆయన అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నామని అన్నారు. ఈ నెల 4న ఖనౌరీలో రైతుల దర్శనం పేరుతో భారీ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సభలో దల్లేవాల్ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తారని కోహర్ తెలిపారు. ఎస్‌కెఎం, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో ఉన్న రైతులు ఢిల్లీకి చేపట్టే మార్చ్‌ను భద్రతా దళాలు అడ్డుకున్న తరువాత, పంజాబ్, హర్యానా మధ్య శంభు, ఖనౌరీ సరిహద్దు పాయింట్ల వద్ద క్యాంప్ చేస్తున్నారు.

## ప్రేమ, పెళ్లి కోసం పాకిస్థాన్‌లోకి చొరబడి అరెస్టయిన భారతీయుడు

తన ఫేస్‌బుక్ ఫ్రెండ్ అయిన ఓ యువతిని కలుసుకుని, పెళ్లి చేసుకుందామని పాకిస్థాన్‌లోకి అక్రమంగా చొరబడిన ఓ భారతీయుడు చివరికి జైలు పాలయ్యాడు. విశేషమేమిటంటే ఆ యువతి అతడిని పెళ్లిచేసుకోవాలని అనుకోవడం లేదని అక్కడి స్థానిక పోలీసులకు తెలిపింది. వివరాల్లోకి వెళితే ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లాకు చెందిన బాదల్ బాబు పాకిస్థాన్ పంజాబ్ ప్రాంతంలోని మండీ బహావుద్దీన్ జిల్లాలోకి చెందిన మౌంగ్ గ్రామంలోకి గత వారం చొరబడ్డాడు.

అతడు అక్రమంగా పాకిస్థాన్‌లోకి ప్రేమ, పెళ్లి కోసం చొరబడ్డాడు. దాంతో అక్కడ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. బాదల్ బాబు స్టేట్‌మెంట్‌ను అక్కడి పోలీసులు రికార్డు చేశారు. తాను తన ఫేస్‌బుక్ స్నేహితురాలు సనా రాణి(21)ని కలుసుకోడానికి పాకిస్థాన్‌లోకి చొరబడ్డానని, తనను ఆమె పెళ్లి చేసుకుంటానని వాగ్దానం చేసిందని తెలిపాడు. కానీ సనా రాణి మాత్రం తాము రెండేన్నర ఏళ్లుగా ఫేస్‌బుక్ స్నేహితులమని, కానీ తనకు అతడిని పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేసింది. ఈ వివరాలను పాకిస్థాన్‌లోని పంజాబ్ పోలీస్ అధికారి నశీర్ షా పిటిఐ వార్తా సంస్థకు తెలిపారు. కాగా బాబు, రాణిని కలిశాడా? అని అడిగినప్పుడు ఆ విషయం ధ్రువీకరించుకుని చెబుతామని ఆ పోలీసు అధికారి వివరించారు. పోలీసుల బలవంతంపైన సనా రాణి తాను అతడిని పెళ్లి చేసుకోదలచుకోలేదని చెప్పిందా? అన్నది స్పష్టం కావలసి ఉంది. అయితే పాకిస్థాన్ విదేశీ చట్టం సెక్షన్లు 13, 14 కింద తగిన ట్రావెలింగ్ డాక్యుమెంట్లు లేకుండా పాకిస్థాన్‌లోకి వచ్చినందుకు బాబును అక్కడ అరెస్టు చేశారు. తర్వాత అతడిని కోర్టు ముందు హాజరు పరిచారు. కాగా కోర్టు అతడికి 14 రోజుల జుడీషియల్ కస్టడీ విధించింది. తదుపరి విచారణ జనవరి 10న జరుగనున్నది. ఇదివరలో అంజు అనే ఓ భారతీయురాలు పాకిస్థాన్‌లోకి వెళ్లి ఇస్లాం మతం స్వీకరించి, పాకిస్థానీని పెళ్లిచేసుకుంది. గత ఏడాది సీమా హైదర్ అనే ఓ పాకిస్థానీ యువతి పబ్‌జి గేమ్ ద్వారా ఓ భారతీయుడితో స్నేహం చేసి తన నలుగురు పిల్లల ద్వారా నేపాల్ గుండా ఇండియాలోకి వచ్చి అతడిని పెళ్లి చేసుకుంది. ఇదేవిధంగా ఇఖ్రా జివానీ ఆన్‌లైన్ గేమ్ ద్వారా ములాయం సింగ్ యాదవ్ అనే 25 ఏళ్ల యువకుడితో స్నేహం చేసుకుని తర్వాత నేపాల్‌లో పెళ్లి చేసుకుంది.

## నటుడు శేఖర్‌కు జైలు శిక్ష సబబే :

### మహిళా జర్నలిస్టులపై అవమానకర పోస్టుల కేసులో హైకోర్టు

చెన్నై : మహిళా జర్నలిస్టులపై అవమానకర పోస్టుల కేసులో నటులు ఎస్‌వి శేఖర్‌కు ట్రయల్ కోర్టు విధించిన ఒక నెల జైలుశిక్షను మద్రాస్ హైకోర్టు గురువారం సమర్థించింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఎంపి, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టు గత ఏడాది ఫిబ్రవరిలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ శేఖర్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.వేల్మురుగన్ కొట్టివేశారు. సుప్రీంకోర్టులో అప్పీల్‌కు వెళ్లేందుకు వీలుగా శేఖర్‌కు జైలుశిక్షను 90 రోజుల పాటు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా జర్నలిస్టులకు వ్యతిరేకంగా అమానకరమైన పోస్టులు షేర్ చేసినట్లు శేఖర్ స్వయంగా అంగీకరించి, బేషరతుగా క్షమాపణలు చెప్పిన తరువాత వేరే విచారణ అవసరం లేదని జస్టిస్ వేల్మురుగన్ వ్యాఖ్యానించారు. తాను షేర్ చేసిన సందేశాన్ని వేరే ఎవరో రాశారని, సరిగ్గా చదవకుండా, అనుకోకుండా షేర్ చేశానని పిటిషనర్ చెప్పడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. 'ఫేస్‌బుక్‌లో మీకు వచ్చిన ప్రతీదాన్నీ షేర్ చేస్తారా..' అని ప్రశ్నించారు. షేర్ చేసిన పోస్టులో ఉన్న కంటెంట్ చాలా జుగుప్సాకరంగా ఉందని, తమిళనాడు రాష్ట్రంలో ఉన్న మొత్తం మీడియాను అవమానించేవిధంగా ఉందని న్యాయమూర్తి పేర్కొన్నారు. 2018 ఏప్రిల్ 19న శేఖర్ చేసిన పోస్టులకు వ్యతిరేకంగా ఈ కేసు నమోదైంది.



## కోర్టు ఆదేశాలూ బేఖాతర్!

### న్యాయస్థానాల్లో పేరుకుపోతున్న కేసులు

న్యూఢిల్లీ : దేశంలోని న్యాయస్థానాలలో పెండింగ్ కేసుల సంఖ్య కొండలా పెరిగిపోతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులోనూ, వివిధ రాష్ట్రాల హైకోర్టులలోనూ అనేక కేసులు నమోదవుతుంటాయి. వీటిపై ఆయా న్యాయస్థానాలు ప్రభుత్వాల నుండి సమాధానాలు కోరడం పరిపాటి. వాటిని సమర్పించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు అలసత్వం ప్రదర్శిస్తూ జాప్యం చేస్తుండడంతో న్యాయస్థానాలలో కేసులు పేరుకుపోతున్నాయి. పెండింగ్ కేసులలో సగానికి పైగా కేంద్రానికి వ్యతిరేకంగా దాఖలైనవే ఉంటున్నాయి. ప్రభుత్వానికి లేదా ప్రభుత్వ సంస్థకు వ్యతిరేకంగా ఏదైనా కేసు వస్తే న్యాయస్థానాలు ముందుగా వాటి విచారణార్హతను నిర్ణయిస్తాయి. పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తే ప్రభుత్వానికి నోటీసు జారీ చేస్తారు. ప్రతివాదిగా ఉండే ప్రభుత్వం కానీ, ప్రభుత్వ సంస్థ కానీ ఆ పిటిషన్‌పై స్పందించి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయా ల్సి ఉంటుంది. అందులో తన వాదనలను బలంగా వినిపించి, కేసును తిప్పికొట్టేందుకు ప్రయత్నించాలి. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి ప్రభుత్వానికి చట్టంలో ఎలాంటి కాలపరిమితిని నిర్ణయించలేదు. ఈ వెసులుబాటునే కేంద్రం, రాష్ట్రాలు తమకు అనుకూలంగా మార్చుకుంటూ అఫిడవిట్ సమర్పించకుండా జాప్యం చేస్తున్నాయి.

## మేం చేయగలిగినదంతా చేస్తాం నిమిష ప్రియ కేసులో ఇరాన్ అధికారి



భారత నర్సు నిమిష ప్రియ కేసుపై ఇరాన్ ప్రభుత్వం దృష్టిసారిస్తుందని ఆ దేశానికి చెందిన ఉన్నతాధికారి ఒకరు హామీ ఇచ్చారు. యెమెన్ రాజధాని సనాలో జరిగిన విచారణలో నిమిష ప్రియకు న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది. ఈ శిక్షను గత సోమవారం యెమెన్ అధ్యక్షులు రషీద్ అల్ అలిమి ఆమోదించారు. నెల రోజుల లోపు ఈ శిక్షను అమలు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం యెమెన్ హౌతీల ఆధీనంలో ఉంది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధికారి నుంచి ఈ హామీ రావడం నిమిష ప్రాణాలను రక్షించడంలో భారత్‌కు సహాయపడొచ్చునని భావిస్తున్నారు. న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ 'భారత నర్సుకు సంబంధించిన కేసును మేం స్వీకరిస్తాం. మేం చేయగలిగినదంతా చేస్తాం' అని చెప్పారు. ఈ కేసు అత్యంత తీవ్రమైనదని వ్యాఖ్యానించారు. భారత దౌత్యవేత్తలతో చర్చల కోసం వచ్చిన ఇరాన్ బృందానికి ఈ అధికారి నేతృత్వం వహిస్తున్నారు. 2017లో తన వ్యాపార భాగస్వామి తలాల్ అబ్దో మహదీ వద్ద నున్న పాస్‌పోర్టు కోసం మత్తుమందు ఇంజక్షన్ చేయగా, మోతాదు ఎక్కువై మరణించడంతో, ఈ కేసులో నిమిష ప్రియ ఉరిశిక్ష విధించారు.

## ఇతర పిటిషన్లతోపాటు విచారణ

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ప్రార్థనా స్థలాల చట్టం 1991ను అమలు చేయాలని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసి వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఇదే అంశంపై గతంలో దాఖలైన ఇతర పిటిషన్లతో కలిపి విచారించేందుకు అంగీకరించింది. 1947 ఆగస్టు 15 నాటి మతపరమైన స్వభావాన్ని కొనసాగించాలని కోరే 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ అసదుద్దీన్ ఒవైసి తరపున న్యాయవాది ఫుజైల్ అహ్మద్ అయ్యూబీ డిసెంబర్ 17న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజరు కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. ఈ వ్యవహారంలో దాఖలైన పలు పిటిషన్లతో ఈ పిటిషన్‌ను ట్యాగ్ చేస్తున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. వాటితోపాటు వచ్చే నెల ఫిబ్రవరి 17న ఈ పిటిషన్‌పై విచారణ చేపడతామని తెలిపింది.



తెలంగాణ సేన

శనివారం,04, జనవరి, 2025



# చక్కని ఆరోగ్యం



## జామ చెట్టు ఆకులను ఇలా వాడారంటే షుగర్, బీపీకి బైబై చెప్పొచ్చు..



జామ కాయలు అంటే చాలా మంది ఇష్టంగా తింటారు. జామ పండు తినడం వల్ల ఎన్నో రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. జామ కాయని పేదోడి యాపిల్ అని అంటారు. యాపిల్ తినలేని వారు జామ పండును తినవచ్చు. జామ కాయలు అందరికీ అందుబాటులో, తక్కువ ధరలోనే ఉంటాయి. కాబట్టి జామ పండ్లను ఎవరైనా తినవచ్చు. జామ పండు తినడం వల్ల చాలా రకాల ఉపయోగాలు ఉన్నాయి. జామ ఆకులలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉన్నాయి. ఇది కడుపు పూతల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. దగ్గు, దురద మొదలైన వాటితో బాధపడుతున్నవారు జామ ఆకులను తినాలి. ఎందుకంటే వీటిలో శరీరానికి ఉపశమనాన్ని అందించే యాంటీ అలర్జీ లక్షణాలు ఉంటాయి. జామ కాయలు అంటే చాలా మంది ఇష్టంగా తింటారు. జామ పండు తినడం వల్ల ఎన్నో రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. జామ కాయని పేదోడి యాపిల్ అని అంటారు. యాపిల్ తినలేని వారు జామ పండును తినవచ్చు. జామ కాయలు అందరికీ అందుబాటులో, తక్కువ ధరలోనే ఉంటాయి. కాబట్టి జామ పండ్లను ఎవరైనా తినవచ్చు. జామ పండు తినడం వల్ల చాలా రకాల ఉపయోగాలు ఉన్నాయి. యాపిల్‌లో ఉండే పోషకాలన్నీ జామ కాయలో లభిస్తాయి. షుగర్ ఉన్న వాళ్లు కూడా జామ పండును తినవచ్చు. కేవలం జామ పండే కాకుండా జామ చెట్టు ఆకులు కూడా ఎన్నో రకాల సమస్యలను తగ్గించుకోవడానికి ఉపయోగపడతాయి. ఇందులో ఎన్నో రకాల ఔషధాలు ఉన్నాయని.. దీర్ఘకాలిక వ్యాధుల్ని సైతం నయం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. మరి జామ ఆకుల్ని తీసుకుంటే ఎలాంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. షుగర్ కంట్రోల్: జామ ఆకుల్ని తీసుకోవడం వల్ల షుగర్ వ్యాధిని అదుపులో ఉంచవచ్చు. ఇందులో ఉండే ఫినోలిక్ సమ్మేళనం, యాంటీ హైపర్‌గ్లైసెమిక్ లక్షణాలు ఉంటాయి.

ఇవి రక్తంలోని షుగర్ లెవల్స్‌ను నియంత్రించడంలో హెల్ప్ చేస్తాయి. కాబట్టి డయాబెటీస్ ఉన్నవారు జామ ఆకుల్ని నములుతూ ఉంటే చాలా మంచిది. బీపీ అదుపులో ఉంటుంది: జామ ఆకుల్ని తినడం వల్ల రక్త పోటు కూడా అదుపులో ఉంచవచ్చు. జామ పండులో ఉన్నట్టే.. ఆకుల్లో కూడా పొటాషియం, ఫైబర్ ఉంటాయి. ఇవి బీపీని తగ్గించడంలో సహాయ పడతాయి. కాబట్టి బీపీ ఉన్నవారు జామ పండు తిన్నా, ఆకులు నమిలినా మంచి ఫలితం ఉంటుంది.



## యాంటీ బయోటిక్స్‌తోనే రోగాలు పరార్!

వంటిల్లే వైద్య శాల అని ఆయుర్వేదం ఎప్పుడో చెప్పింది. చిన్న చిన్న వ్యాధులకు సైతం ఆస్పత్రులకు పరిగెత్తకుండా.. ఇంట్లో ఉండే వాటితోనే ముందు సమస్యలను తగ్గించుకునేందుకు ట్రై చేయాలి. ఇంట్లో ఎన్నో రకాల యాంటీ బయోటిక్స్ మనకు లభిస్తాయి. అవేంటో చూసేయండి. ప్రస్తుత కాలంలో వైద్య విధానం ఎంతో అభివృద్ధి చెందింది. అనేక దీర్ఘకాలిక వ్యాధుల్ని కంట్రోల్ చేయడానికి మెడిసిన్స్ అందుబాటులోకి వచ్చాయి. అయితే చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు వాటికి మనం తరచూ ఆస్పత్రికి వెళ్తూ ఉంటాం. కానీ వాటిని ముందు ఇంట్లో ఉండే వాటితోనే పరిష్కరించుకోవచ్చు. వ్యాధిని తగ్గించే యాంటీ బయోటిక్స్ మన ఇంట్లో ఉన్నాయి. బెస్ట్ యాంటీ బయోటిక్స్‌లో తేనె కూడా ఒకటి. తేనెలో ఎన్నో ఇందులో అద్భుతమైన ఔషధ గుణాల లభిస్తాయి. అనేక మెడిసిన్స్ తయారీలో కూడా తేనెను ఉపయోగిస్తున్నారు. స్వచ్ఛమైన తేనె అయితే త్వరగా జబ్బుల నుంచి కోలుకుంటారు. పిల్లలకు, గర్భిణీలకు కూడా తేనె ఇస్తూ ఉంటే మంచిది. వెల్లుల్లి కూడా మన ఇంట్లో ఎప్పుడూ ఉంటుంది. వెల్లుల్లిలో యాంటీ బయోటిక్స్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో హానికరమైన బ్యాక్టీరియాను నశింపజేస్తుంది. ఇతర ఆహారాలతో అయినా నేరుగా అయినా వెల్లుల్లి తినొచ్చు. అదే విధంగా అల్లంలో కూడా నేచురల్‌గా యాంటీ బయోటిక్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వికారాన్ని, కండరాల నొప్పులను, ఇన్ఫెక్షన్ల నుంచి త్వరగా కోలుకునేలా చేస్తుంది. వ్యాధుల్ని సైతం నయం చేస్తుంది. పసుపులో కూడా అద్భుతమైన ఔషధ గుణాలకు మనకు లభిస్తాయి. మీ ఆరోగ్యం బాలేని సమయంలో పసుపు కలిపి గోరు వెచ్చటి నీళ్లు, పాలు తీసుకుంటే త్వరగా కోలుకుంటారు. త్వరగా రోగాల బారిన పడకుండా ఉంటారు.

## ఫోలిక్ యాసిడ్ గర్భిణీలే కాదు.. అందరికీ అవసరమే..



శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల విటమిన్లు, మినరల్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు అవసరం అవుతాయి. ఈ క్రమంలోనే గర్భిణీలు ఆరోగ్యం, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కోసం వైద్యులు ఫోలిక్ యాసిడ్ ఇస్తారు. అయితే ఇది కేవలం ప్రెగ్నెంట్ లేడీస్‌కే కాకుండా అందరూ వేసుకోవచ్చు. ఫోలిక్ యాసిడ్ అంటే.. అందరికీ గర్భిణీలే గుర్తుకు వస్తారు. బిడ్డ ఎదుగుదలలో ఈ ఫోలిక్ యాసిడ్ ఎంతో హెల్ప్ చేస్తుంది. ఫోలిక్ యాసిడ్ అంటే విటమిన్ బి9. ఈ విటమిన్ తీసుకోవడం వల్ల పిల్లలు ఎలాంటి లోపాలు లేకుండా ఆరోగ్యంగా జన్మిస్తారు. ఈ విటమిన్ కేవలం గర్భిణీలకే కాదు.. అందరికీ అవసరమేనని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఫోలిక్ యాసిడ్‌తో ఉండే లాభాలు అన్నీ ఇన్నీ కావు. ఎన్నో సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. కాబట్టి ఫోలిక్ యాసిడ్ అందరూ తీసుకోవాలి. ఫోలిక్ యాసిడ్ ఉన్న ఆహారాలను తీసుకుంటే.. పెద్దపేగు, గర్భాశయ, క్లోమ గ్రంథి క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. మతి మరుపు, అల్జీ మర్స్ వంటి వ్యాధులు కూడా రాకుండా అడ్డుకుంటుంది. వృద్ధాప్యంలో వచ్చే వ్యాధులు రావు. జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడుతుంది. రక్త కణాలు తయారయ్యేందుకు కూడా విటమిన్ బి9 సహాయ పడుతుంది. ఆహారాలు అయినా, ట్యాబ్లెట్స్ అయినా తీసుకుంటే రక్తం బాగా తయారవుతుంది. అనీమియా సమస్య కూడా ఏర్పడదు. రోగ నిరోధక శక్తిని పెంచేందుకు కూడా హెల్ప్ చేస్తుంది. మెదడు ఆరోగ్యాంగా ఉండేందుకు హెల్ప్ చేస్తుంది. మెదడు యాక్టీవ్‌గా ఉంటే శరీరంలో ఇతర పనులు కూడా త్వరగా జరుగుతాయి. కాబట్టి ఈ ట్యాబ్లెట్స్ అందరూ తీసుకోవచ్చు. అయితే వైద్యుల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.



## చూయింగ్ గమ్‌తో అధిక బరువుకు చెక్

అధిక బరువు అనేది అనేక సమస్యలకు కారణం అవుతుంది. శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుంది. కాబట్టి బరువును ఎప్పుడూ అదుపులో ఉంచుకోవాలి. బరువును అదుపులో ఉంచేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. తాజాగా మీ కోసం మరో ఇంట్రెస్టింగ్ టిప్ తీసుకొచ్చాం. ప్రస్తుత కాలంలో చాలా మంది ఇబ్బంది పడే సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు, ఊబకాయం కారణంగా అనేక ఇతర అనారోగ్య సమస్యలు కూడా రావచ్చు. ముఖ్యంగా డయాబెటీస్, బీపీ సమస్యలు పెరుగుతాయి. ఇవి వచ్చాయంటే తగ్గించుకోవడం కష్టం. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవాలి. బరువును కంట్రోల్ చేసేందుకు ఇప్పటికే ఎన్నో రకాల హెూమ్ రెమిడీస్, ఎక్సర్‌సైజులు, ఆహారాల గురించి తెలుసుకున్నాం. తాజాగా చూయింగ్ గమ్ నమలడం వల్ల కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చు. చూయింగ్ గమ్‌ని సరదాగా, నోటి ఫ్రెష్ నెస్ కోసం నములుతూ ఉంటారు. కానీ చూయింగ్ గమ్ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ముందుగా ఒత్తిడి అనేది కంట్రోల్ అవుతుంది. మెదడు పని తీరు కూడా మెరుగు పడుతుంది. పనిపై శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతాయి. చూయింగ్ గమ్ నమలడం వల్ల దంతాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయని, దంతక్షయం రాకుండా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఇదే చూయింగ్ గమ్‌తో అధిక బరువు నుంచి కూడా ఉపశమనం కలుగుతుందట. ప్రతి రోజూ రెండు సార్లు ఆకలిగా ఉన్నప్పుడు చూయింగ్ గమ్ నమలడం వల్ల.. ఆకలి చచ్చిపోతుందట. చూయింగ్ గమ్ నమిలిన తర్వాత నీళ్లు ఎక్కువగా తాగాలనిపిస్తుంది. దీంతో ఆహారాన్ని మితంగా తీసుకుంటారు. క్యాలరీలు కూడా తగ్గుతాయి. ఈ రకంగా వెయిట్ లాస్ అవుతారు. షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది.

## చద్దన్నానికి మించింది లేదు..

### ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు..



ప్రస్తుత కాలంలో ఎన్ని రకాల బ్రేక్ ఫాస్ట్ ఐటెమ్స్ ఉన్నాయో చెప్పడం కూడా కష్టమే. ఓ పెద్ద లిస్టే ఉంటుంది. కానీ అప్పట్లో మాత్రం చద్దన్నం మాత్రమే ఉండేది. ఎవరైనా, ఎలాంటి వారైనా చద్దన్నమే తినేవారు. చద్దన్నం తింటే ఆరోగ్యం పథిలంగా ఉంటుంది. ప్రస్తుత కాలంలో టిఫిన్స్‌లో ఎన్ని వెరైటీలు ఉన్నాయో చెప్పడం కష్టమే. ఎన్నో రకాల బ్రేక్ ఫాస్టులు వచ్చాయి. కాలాలు మారే కొద్దీ ఎన్నో కొత్త కొత్త వెరైటీలు వచ్చాయి. కానీ పూర్వం మాత్రం ఒకటే బ్రేక్ ఫాస్ట్. అదే చద్దన్నం. చద్దన్నానికి మించింది మరొకటి లేదు. ఆ చద్దన్నం రుచే వేరు. ఇప్పటికీ పల్లెటూర్లలో చాలా మంది చద్దన్నం తింటూ ఉంటారు. ఇది చాలా రుచిగా కమ్మగా ఉంటుంది. పైగా ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. ఈ చద్దన్నంలో పెరుగు కలుపుకుని తింటూ ఉంటారు. ఈ అన్నం తింటే అనేక పోషకాలు చేరతాయి. రక్త హీనత సమస్య కంట్రోల్ అవుతుంది. ఎముకలు, దంతాలు, కండరాలు బలంగా, దృఢంగా తయారవుతాయి. జీర్ణ సమస్యలు ఏమీ ఉండవు. కడుపులో, శరీరంలో ఎలాంటి మలినాలు, విష పదార్థాలు ఉన్నా బయటకు పోతాయి. శరీరంలో రోగ నిరోధక శక్తి మెరుగు పడుతుంది. దీంతో త్వరగా రోగాలు, ఇన్ఫెక్షన్లు ఎటాక్ చేయకుండా ఉంటాయి. ఎండ దెబ్బ కూడా తగలకు.

కడుపులో చల్లగా, నిండుగా ఉంటుంది. అల్సర్లు, గ్యాస్ వంటి సమ్యలు రావు. ఉదయాన్నే ఈ అన్నం తింటే రోజంగా యాక్టీవ్‌టీ ఉంటారు. నీరసం, అలసట రాకుండా ఉంటాయి.

పేగుల ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. హైబీపీ కూడా కంట్రోల్ అవుతుంది. ఇలా ఒక్కటేంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

## సైనస్ సమస్యను ఇంటి చిట్కాలతో ఇలా కంట్రోల్ చేయవచ్చు..

సైనస్ సమస్య అనేది దీర్ఘకాలిక సమస్యగా చెప్పొచ్చు. వాతావరణంలో పరిస్థితులు మారినప్పుడల్లా ఇది ఎటాక్ చేస్తుంది. ఈ సమస్యను తగ్గించడానికి శాశ్వతమైన చికిత్స ఇంకా లేదు. కాబట్టి ఇంటి చిట్కాలతో కూడా మనం రిలీఫ్ పొందవచ్చు. ఈ టిప్స్ సైనస్‌ను తగ్గించడంలో ఎఫెక్టీవ్‌గా పని చేస్తాయి.



ఎంతో మందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో సైనస్ కూడా ఒకటి. సైనస్ వచ్చిందంటే అంత త్వరగా తగ్గదు. ముఖ్యంగా చలి కాలంలో ఈ సమస్య మరింత పెరుగుతుంది. దీనికి తాత్కాలిక ఉపశమనం తప్ప.. పూర్తి పరిష్కారం చూపే చికిత్సలు ఇప్పటికీ లేవు. సైనస్‌ను మనం ఇంటి చిట్కాలతో కూడా కంట్రోల్ చేసుకోవచ్చు. ఒక పాత్రలో నీరు వేయండి. అందులో కొద్దిగా పసుపు, మెంథాల్, వేప ఆకులు వేసి బాగా మరగనివ్వాలి. అనంతరం ఈ నీటితో ఆవిరి పట్టాలి. పై నుంచి ఒక దుప్పటి లాంటిది వేసుకుని.. ఆవిరి పడితే.. ముక్కు మొత్తం క్లియర్ అవుతుంది. సైనస్ నుంచి రిలీఫ్ దొరుకుతుంది. సైనస్‌తో బాధ పడేవారు ఎప్పుడూ నీటిని తాగుతూ ఉండాలి. దీని వల్ల బాడీ హైడ్రేట్‌గా ఉంటుంది. బాడీ హైడ్రేట్‌గా ఉంటే సైనస్ సమస్య తగ్గుతుంది. లేదంటే పెరిగే అవకాశాలు ఉన్నాయి. అదే విధంగా మసాలాలు, కారం అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.

ఇవి సైనస్‌ను క్లియర్ చేసేందుకు హెల్ప్ చేస్తాయి. గోరు వెచ్చని నీటిలో తేనె, నిమ్మరసం కలిపిన నీటిని కూడా తాగుతూ ఉండాలి. దీని వల్ల కూడా సైనస్ కంట్రోల్ అవుతుంది. అలాగే యాపిల్ సైడర్ వెనిగర్ ఉదయాన్నే ఓ చిన్న కప్పు తాగండి. దీని వల్ల కూడా సైనస్ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secun drabad, Cell.no: 099592 36324, 9912824332